


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 5 డిసెంబర్ 2024 | 14 పేజీలు




## కుటుంబంలో ఒక్కరు బాగుపడితే..
# తరం బాగుపడుతుంది...

- ఏడాదిలో 55,143 ఉద్యోగాలు... రుణమాఫీ చారిత్రకం..
- 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తితో రికార్డ్..
- ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తాం
- పెద్దపల్లి యువ వికాసం విజయత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డి..

2లో





**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఉద్యోగాల కోసం కొట్లాడితేచుకున్న తెలంగాణలో పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఉద్యోగాలు లేక నిరుద్యోగులు రోడ్డున పడ్డారని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వస్తే వారి తరం బాగుపడుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం పెద్దపల్లి లో జరిగిన యువ వికాసం విజయోత్సవ సభలో ఆయన పాల్గొన్నారు.



## రాజన్న హుండీ ఆదాయం రూ 1.34 కోట్లు



**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి హుండీ ఆదాయాన్ని బుధవారం ఎస్పీఎఫ్, హెూమ్ గార్డు సిబ్బంది భద్రత మధ్య లెక్కింపునిర్వహించారు. ఈ లెక్కింపులో నగదు రూ. 1,34,45,031, బంగారం 173 గ్రాముల 000 మిల్లి గ్రాములు, వెండి 011 కిలోల 000 గ్రాములు వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి వినోద్ రెడ్డి వెల్లడించారు. ఈ లెక్కింపులో ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, శ్రీ లలిత సేవా సమితి వారు పాల్గొన్నారు.



## కుటుంబంలో ఒక్కరు బాగుపడితే..

# తరం బాగుపడుతుంది...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ముందుగా హెలికాప్టర్ లో జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని హెలిపాడ్ వద్దకు చేరుకోగా ముఖ్యమంత్రి కి జిల్లా మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు,కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం కమిషనర్ ఎస్. శ్రీనివాస్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు, ఎమ్మెల్యే, అధికారుల బృందంతో కలెక్టరేట్ ఎదురుగా ఏర్పాటుచేసిన యువ వికాసం విజయోత్సవ సభకు చేరుకున్నారు.సభస్థలి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆపరేషన్ గరుడ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, ఏ ఎల్ ఈ ఏ పి, టాస్క్, యువజన క్రీడా శాఖ, డి ఈ ఈ టి, ఎన్.ఎస్.ఐ.సి, న్యాక్,టామ్ కామ్, సింగరేణి సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. జిల్లా అభివృద్ధికి1024 కోట్ల 90 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.స్కిల్ యూనివర్సిటీకి ఏడు కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఏడాది కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి, ఉద్యోగాల కల్పనలో తెలంగాణ నెంబర్ వన్ గా నిలిచిందని అన్నారు. రెండు లక్షల రైతుల 21 వేల కోట్ల రుణమాఫీ ఏడాది పాలనలోనే చేయడం చారిత్రాత్మకమని అన్నారు. వ్యవసాయం దండగ అన్న కేసీఆర్ దండుగ కాదు పండుగ అని రైతులు సంతోషం గా ఉన్నారని గుర్తు చేశారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక, బిఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో రైతుల ఆత్మహత్యలు పెరిగాయని విమర్శించారు. ఎకరాకు కోటి రూపాయల పంట పండిస్తా అన్న కేసీఆర్ ఇప్పుడు ఆ సీక్రెట్ రైతులకు తెలియ జేయాలని ప్రశ్నించారు. వరి అంటే ఉరి అన్న కెసిఆర్, కాంగ్రెస్ పాలనలో రైతులకు వరిపై నమ్మకం కల్పించి మద్దతు ధర బోనస్ వారి ఖాతాల్లో వేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అండగా ఉన్న ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని హామీ ఇచ్చారు . ప్రతి వ్యాపారంలో ఉపాధి కల్పించి రుణాలు అందిస్తామని తెలిపారు. యువతకు ఉద్యోగాలు వస్తాయని ఆశిస్తే వారికి భంగపాటు అయిందని, పదేళ్లు యువత కోచింగ్ సెంటర్లో ఉండి ఉద్యోగాలు రాక నిరాశ చెందారని విమర్శించారు.ఏడాది పాలనలో 55 వేల ఉద్యోగాలు రావడంతో విద్యార్థుల కళ్ళలో ఆనందాలు చూసామని తెలిపారు. కెసిఆర్ పాలనలో యూనివర్సిటీలు నిర్వీర్యం చేశారని, విద్యకు ప్రాధాన్యత కల్పిస్తూ పది యూనివర్సి టీలకు వైస్ ఛాన్సలర్ను నియమించినట్లు తెలిపారు. కరీంనగర్ శాతవాహన యూని వర్సిటీలో ఇంజనీరింగ్, లా కాలేజీల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బిజెపి పాలిత రాష్ట్రం గుజరాత్లో ఏడాది పాలనలో ఇన్ని అభివృద్ధి పనులు చేశారా అని కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు సవాల్ విసిరారు. కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు పేరు మీద లక్ష కోట్లు వృధా చేశారని విమర్శించారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులు 56 సంవత్సరాలు గడిచిన చెక్కుచెదరకుండా ఉన్నాయని గుర్తు చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క





మాట్లాడుతూ మేడిగడ్డ అన్నారం సుందిళ్ల ప్రాజెక్టులు కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టు నుండి నీరు రాకపోయినా, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టుల ద్వారా పంటలు పండాయని డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పదేళ్ల లో పాలన గాలికి వదిలేసారని, యువత నడుం బిగించి కాంగ్రెస్ రావాలని కోరుకున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. 65 అడ్వాన్స్ టెక్నాలజీ లపై శిక్షణ ఇస్తున్నామని అన్నారు. సింగరేణిలో కార్మికులకు కోటి రూపాయల ఇన్సూరెన్స్ చేయించి వారికి భద్రత కల్పించామని అన్నారు. ఈజీఎస్ ద్వారా స్మశానవాటికలు, పల్లె ప్రకృతి వనాలు కేంద్ర ప్రభుత్వాలు చేయిస్తే వాటిని టిఆర్ఎస్ నాయకులు ప్రారంభించి ఇదే అభివృద్ధి అని చూపించారని విమర్శించారు. సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ పై టిఆర్ఎస్ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని కానీ మేము ప్రజల కోసమే అధికారంలోకి వచ్చాం కేవలం అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. మేము కూడా ప్రచారాలు చేస్తే ఈ అభివృద్ధి కనబడేది కాదని గుర్తు చేశారు. పని చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. రుణమాఫీ ద్వారా 21 వేల కోట్లు ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేశామని, 200 యూనిట్లు వరకు కరెంటు ఉచితం, 500 కే గ్యాస్ సిలిండర్, పండించిన పంటకు మద్దతు ధర, సన్నాలకు 500 బోనస్ ఇచ్చి నా మాట నిలబెట్టుకున్నామని అన్నారు. రామగుండం లో సూపర్ థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు.పౌరసరఫరాల భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ యువతరం కోసం పదేళ్లలో టీచర్ రిక్రూట్మెంట్ కాలేదని కేవలం ఏడాది పాలనలో 11వేల టీచర్ల నియామకాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో కన్వీనియరుగని ఉద్యోగాలు నిరుద్యోగులు కల్పించామని తెలిపారు. రాష్ట్రానికి ఫార్మా కంపెనీలు ఐటీ కంపెనీలు వచ్చాయని దీని ద్వారా యువతకు ఉపాధి లభిస్తుంది అన్నారు. వృత్తి నైపుణ్యం పెంచేందుకు హైదరాబాదులో స్కిల్ యూనివర్సిటీ ప్రారంభించామని అన్నారు. పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, పత్తిపాక రిజర్వాయర్ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రంలో వరి ధాన్యం పండించడంలో పెద్ద పెల్లి అగ్రస్థానంగా నిలిచిందన్నారు. ఇప్పటివరకు 150 మూడు మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని మరియు సన్నాళ్లకు ప్రోత్సాహంగా 500 బోనస్ కూడా ఇచ్చామని అన్నారు. కొంతమంది రబీలో బోనస్ రాదని దుష్ప్రచారం చేస్తున్నారని, కానీ రబీ లోనే కాకుండా ప్రతి సంవత్సరం సన్నాలకు బోనస్ 500 అందజేస్తామని భరోసా ఇచ్చారు.పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన తీర్పు మార్పు కావాలని, వారికి అనుగుణంగా కానీ కాంగ్రెస్ సంవత్సర పాలనలో మార్పు జరిగిందని అన్నారు. ఈ నెల నుండి నిరుపేదల ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ప్రజా సంక్షేమ కోసం ప్రభుత్వం పని చేస్తుందన్నారు. నిరుపేదల సొంతింటి కల నెరవేరునుందని అన్నారు. పెద్దపల్లి జిల్లా అభివృద్ధిలో అగ్రస్థానంగా నిల్వనున్నదని తెలిపారు. పెద్దపల్లి ఆసుపత్రి 51 కోట్లు కేటాయించి 100 పడకలకు పెంచినట్లు అలాగే మంథని ఆసుపత్రికి 22 కోట్ల కేటాయించి 50 పడకల పెంచి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. రామగుండం నర్సింగ్ కాలేజీకి 26 కోట్లు, గుంజపడుగు ప్రైమరీ హెల్త్ సెంటర్కు 33 కోట్లు, రామగిరి అభివృద్ధికి ఐదు కోట్లు, కాళేశ్వరం అభివృద్ధి మంథని గౌతమేశ్వరి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. 1024 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. సింగరేణి కార్మికులకు లాభాల్లో వాట ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దేనని గుర్తు చేశారు.

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే రైతులు అన్నారు. సీఎం పెద్ద మనస్సు తో 55 వేల కోట్లు వ్యవసాయ రంగం కు కేటాయించారు. 25 లక్షల కుటుంబాలకు రుణమాఫీ అందించినట్లు గుర్తు చేశారు. ధాన్యం కొనుగోలు ఇప్పటికే 35 లక్షల మెట్రిక్ టన్నుల చేసినట్లు తెలిపారు. సన్న ధాన్యం కు 500 బోనస్ ఒక్కరోజులో రైతుల ఖాతా లో జమ అవుతున్నాయని అన్నారు. అయిల్ ఫామ్ సాగుపై రైతులు దృష్టి సారించింది అధిక లాభాలు పొందాలని అన్నారు. గతంలో 13 వేలు ఉన్న ధర ఇప్పుడు సీఎం సూచన మేరకు 20,413 పెంచినట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటకు ఎకరానికి 51000 సబ్సిడీ అందిస్తామని అన్నారు.వ్యవసాయ యాంత్రీకరణ లో రైతులకు డ్రోన్స్, పనిమిట్లు సబ్సిడీ కి అందిస్తామని అన్నారు.



– ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ సిరులున్న సింగరేణి, వెలుగులు నింపుతున్న ఎన్టిపిసి, రామగుండం ఎరువుల కర్మాగారం, గోదావరి నదుల సంగమం, శివాలయాల మధ్య మంథని, రాముడు నడిగాడిన రామగిరి, ఓదెల మల్లికార్జున స్వామి ఉన్నాయని రాష్ట్రంలో పెద్దపెల్లి జిల్లా అగ్రగామిగా నిలవాలని కోరారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులు రాష్ట్రానికి తలామాణికమని అన్నారు. ఓదెల రూప నారాయణపేట నుండి హుజురాబాద్ జమ్మికుంటకు వరంగల్ వెళ్లే మార్గంలో 80 కోట్లు తో హై లెవెల్ బ్రిడ్జి వంతెన నిర్మాణానికి అనుమతులు వచ్చాయని, అలాగే పెద్ద పెల్లికి బస్సు డిపో ,పెద్దపల్లి బైపాస్ రోడ్డు , 20 ఏళ్ల తర్వాత ఎలిగేడు మండలంలో పోలీస్ స్టేషన్ పెద్దపల్లిలో ట్రాఫిక్ ,రూరల్ మహిళ పోలీస్ స్టేషనులకు కేటాయించడం పట్ల సీఎం, డిప్యూటీ సీఎం లకు కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పున్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ లో చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ ఆధ్వర్యంలో పశు వైద్య శిభిరం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలం రాగంపేటలో బుదవారం పి.వి.నరసింహారావు పశు వైద్య విశ్వ విద్యాలయం కోరుట్ల కళాశాల ప్రొఫెసర్లు,పశువైద్య విద్యార్థులు 370 అవులు, గేదెలు, మేకలు, గొర్రెలకు చూడి నిర్ధారణ, పునరుత్పత్తి సమస్యలు, పొదుగు వాపు, గొర్రెలకు సర్రా వ్యాధి గాలి కుంటు టీకాలు, ఇచ్చి చికిత్స అందచేయడమే కాకుండా మైక్రోస్కోప్ సహాయం తో అవసరమైన పశువులకు రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు నట్టల మందులు, గర్భస్థ మందులు బలవర్ధక ఖనిజ లవణాల మిశ్రమం, గడ్డి మొక్కలు అందించి పశువుల పెంపకంలో రైతులకు మెలుకువలు తెలియ చేసారు. రాగంపేట గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడానికి సహకరించిన డాక్టర్ అంబిక , డాక్టర్ రామకృష్ణలకు రాగంపేట తాజా మాజీ ఎంపీటీసీ బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలియచేసారు. కార్యక్రమంలో జాతీయ సేవ పథకం సమన్వయ కర్తలు డాక్టర్ జి అంబిక, అధ్యాపకులు డాక్టర్ ఆనిల్ కుమార్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ విశాల్, 25 మంది వెటర్నరీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు, ఆర్నకొండ పశు వైద్యాధికారి సడిగే రామకృష్ణ, గోపాల మిత్ర శ్రీనివాస్, రాగంపేట తాజా మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మామిడి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట జెడ్పిహెచ్ఎస్ లో పరీక్ష ప్యాడ్ ల పంపిణీ

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గంగిశెట్టి మధురమ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు గంగిశెట్టి జగదీశ్వర్ రిటైర్డ్ ఉపాధ్యాయులు 8,9,10వ తరగతి విద్యార్థులకు 150 పరీక్ష ప్యాడ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి హాజరై మాట్లాడుతూ హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి జగదీశ్వర్ వారి తల్లి జ్ఞాపకార్థం గంగిశెట్టి మధురమ మెమోరియల్ ట్రస్టును ఏర్పాటు చేసి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేయడం చాలా సంతోషదాయకమని, ఇట్టి పరీక్ష ప్యాడ్లను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోని, రాబోయే పరీక్షలలో మంచి మార్కులు సాధించి పాఠశాలకి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. జయప్రకాష్ మాట్లాడుతూ గంగిశెట్టి జగదీశ్వర్ మన పాఠశాలలో కొద్దిరోజుల క్రితమే విద్యార్థులకి పెన్నులు బహూకరించడం జరిగిందని, అదే విధంగా బుధవారం పరీక్ష ప్యాడ్స్ ని పంపిణీ చేశారన్నారు. అలాగే ఈనెల 6న గణిత ప్రతిభ పోటీలను జమ్మికుంట బాయ్స్ హై స్కూల్ నందు నిర్వహిస్తున్నారని ఇట్టి పరీక్షలకు విద్యార్థులు అందరూ హాజరు కావాలని, చక్కగా విద్యను అభ్యసించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె. రాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. జయప్రకాష్ ఉపాధ్యాయులు సిహెచ్. వేణు, కే. శంకర్, ఎం. సమ్మిరెడ్డి, కే. సత్యం, సిహెచ్. కౌసల్య, డి. ఉమాదేవి, ఏ. మనోహర్ రెడ్డి, ఎం. సుధాకర్, జి .అన్నపూర్ణ, సిహెచ్. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేద యువతి పెళ్ళికి సహాయం

**- 14 వేల రూపాయల విలువైన పుస్తె మట్టెలు అందజేత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తండ్రి లేని పేద యువతి అనూష వివాహానికి కావలసిన ముఖ్యమైన వస్తు సామాగ్రిని అందించి తమ దాతృత్వం చాటుకున్నారు జగిత్యాలకు చెందిన కుటుంబ సభ్యులు. ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉండి ఎటువంటి ఆధారం లేక పోవడం వలన యువతి బంధువులు సత్యసాయి సంస్థ దృష్టికి తీసుకురావడం జరిగింది, అలాగే వీలైన సహాయం అర్థించడం జరిగింది. శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సంస్థ ద్వారా తక్షణమే స్పందించిన భక్తులు పాంపట్టి విజయలక్ష్మి, కుమారుడు కోడలు పాంపట్టి వెంకటేష్ - నిత్య సంతోషిని ఆర్థిక సహకారంతో అమ్మాయి వివాహంనకు కావలసిన ముఖ్య వస్తువులైన దాదాపు ₹14,000 రూపాయల విలువ గల బంగారు మంగళ సూత్రం , వెండి మెట్టెలు, పెళ్లి చీర , మంగళ హారతి సెట్, కన్యాదాన తాంబూలం, చెంబు, స్టీల్ బిందె , ప్లేట్లు , గ్లాసులు తదితర వస్తు సామాగ్రిని, 25%ఖ+ం% బియ్యం ను బుధవారం అందించారు. కార్యక్రమంలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, చిటు మల్ల లక్ష్మీనారాయణ , ఎర్ర సత్తయ్య , వంగల లక్ష్మీనారాయణ, నలమాస్ రాజశేఖర్, పిప్పరి ఆంజనేయులు , పొన్నం సదాశివ్ మరియు మహిళా సభ్యులు జయశ్రీ , రమాదేవి , లక్ష్మి , అరుణశ్రీ , నాగరాణి తదితరులు పాల్గొన్నారు.



# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర పిలుపులో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళనను సీఐటీయూ ఆధ్వర్యంలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆశాలతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్ల సమ్మె టెంట్ల వద్దకు వచ్చి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గత సంవత్సరకాలంగా మా సమస్యలు పరిష్కరిస్తారని ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నామని,కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం దారుణ మని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే డిమాండ్ ను పరిష్కరించాలని లేకుంటే రాబోవు రోజుల్లో సీఐటీయూ ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిం చారు.ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేలు నిర్ణయించాలని, పిఎఫ్,ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత తదితర సౌకర్యాలు కల్పించాలని,ఆశాలకు రావలసిన కరోనా రిస్క్ అలవెన్స్, పిఆర్సి,లెప్రసీ, పల్స్ పోలియో,ఎలక్షన్ డ్యూటీలు,ఇతర సర్వేల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని అన్నారు.ఇట్టి ధర్నా కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాధవేణి మంజుల, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, మహిళా సంఘా జిల్లా అధ్యక్షులు సూరం పద్మ,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అన్నల్ దాస్ గణేష్, ఎలిగేటి రాజశేఖర్,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీధర్,ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

# ఏటీసీ సెంటర్ ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెంపొందుతాయి

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ) ఏర్పాటుతో మండలంతో పాటు నియోజకవర్గ ప్రజలకు ఉపాధి అవకాశాలు పెంపొందుతాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రం లో ఏటీసీ సెంటర్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులు, నాయకు లతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీని వాస్ స్థల పరిశీలన చేశారు. స్థానిక అయ్యప్ప స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం గల్ఫ్ వెళ్ళే యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు సాధించేలా ట్రైనింగ్ ఇవ్వనుండటంతో వారికి తప్పనిసరిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో ముచ్చటించి వారికి ఏమైన సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ప్లేగ్రౌండ్ సరిగా లేదని వారు చెప్పగా ఆటస్థలం చదును చేయాలని, ఆటలకు కావలసిన సామాగ్రిని అందించాలని ఎంపీడీఓకు కలెక్టర్ సూచించారు. పాఠశాలలో హిందీ టీచర్ లేరని విద్యార్థులు తెలుపగా వెంటనే భర్తీ చేయాలని డీఈఓను కలెక్టర్ ఆదేశించారు. వంటశాలలో బియ్యం, కూరగాయల నాణ్యతను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహా రం అందించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేశ్వర్, తాసీల్దార్ శ్రీలత, ఎంపీడీఓ నటరాజ్, ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీన య్య, నాయకులు ఎర్రం గంగ నర్సయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె మనోహర్, మోహన్ రెడ్డి, అభిలాష్, యాదయ్య, నర్సరెడ్డి, లచ్చిరెడ్డి, గండి నారాయణ, పల్లి గంగాధర్లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎం క్రీడా పోటీలపై మండల ప్రత్యేక అధికారి సమావేశం

**సూర్య బోయినపల్లి**



రాజన్న సిరిసిల్ల జెడ్పి సీఈవో మండల ప్రత్యేక అధికారి ఎస్ వినోద్ అధ్యక్షతన మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు.సీఎం కప్-2024 క్రీడా పోటీలకు గ్రామ పంచాయతీ స్థాయి తేది 7, 8 డిసెంబర్ మండల స్థాయి తేది 10 నుండి 12 డిసెంబరు ఆటలు: కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, యోగా పోటీలు నిర్వహిస్తామని మండల ప్రత్యేక అధికారి తెలిపినారు. ఇట్టి క్రీడలకు వయస్సు: 14 సం.రాల నుండి 36 సం.రాలలోపు గల యువతి, యువకులు పాల్గొనవచ్చు. ఇట్టి ఆటల పోటీలు విజయవంతముగా పూర్తి చేయుట కు అందరు పాలుపంచుకొవాలని తెలిపినారు. ఈ సమావేశానికి ఎంపీడీవో జయశీల, ఎంఈఓ శ్రావణ్ కుమార్, ఎస్సై పృథ్వీరాజ్ గౌడ్, పీడీలు, పిఈటిలు హాజరైనారు.

## అక్రమ కట్టడాలను కూల్చివేసిన రెవెన్యూ అధికారులు

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమి 428 సర్వే నెంబర్లో అక్రమంగా చేపడుతున్న నిర్మాణాలను తాసీల్దార్ శ్రీలత అధికారులతో కలిసి బుధవారం కూల్చివే శారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప కుమార్ ఝా బుధవారం ఏటీసీ సెంటర్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేస్తుం డగా గ్రామంలోని ప్రభు త్వ భూమి 428 సర్వే నెంబర్లో కొందరు వ్యక్తులు అక్రమంగా నిర్మాణం చేపట్టడంతో అక్రమ నిర్మాణాలను కూల్చి వేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ సంమార్ ఝా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు స్థలం కేటాయించాలని రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఈ సందర్భంగా తాసీ ల్దార్ శ్రీలత మాట్లాడుతూ ప్రభుత్వ భూమి 428 సర్వే నెంబర్లో అక్రమంగా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం కప్" క్రీడపోటీలకు పేర్లు నమోదు చేసుకొండి

**- ఎంపీడీవో రాజేందర్**

**సూర్య గంభీరావుపేట**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 7, 8 వ తేదీల్లో మండల స్థాయిలో నిర్వహించబోతున్న సీఎం కప్ 2024 క్రీడా పోటీలకు సంబంధిత వెబ్ సైట్ లో క్రీడాకారులు ఆన్ లైన్లో పేర్లు నమో దు చేసుకోవాలని ఎంపీడీవో రాజేందర్ ఎంపీ ఓ రాజేశ్వర్లు సూచించారు. మంగళవారం రోజున ప్రజా పరిషత్ కార్యాలయంలో సీఎం కప్ పోటీల పై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ పరిధిలోని ఆయా పాఠశాలల హెచ్ఎంలతో పంచాయతీ కార్యదర్శులు క్రీడా పోటీలపై సమావేశం నిర్వహించాలన్నారు. కోకో కబడ్డీ వాలీబాల్ అథ్లెటిక్స్ ఫుట్ బాల్ యోగ నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి గలవారు ఈనెల 6వ తేదీలోపు ఆన్లైన్ లో పేర్లు నమోదు చేసుకోవాలని, పేర్లు నమోదు చేసుకున్న వారు మాత్రమే ఈ పోటీలలో పాల్గొనడానికి అర్హులని పేర్కొన్నారు.

## యూత్ కాంగ్రెస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షునిగా డా. కౌడగాని వెంకటేష్

**సూర్య బోయినపల్లి**



జిల్లాలోని 13 మండలాల పరిధిలో 9,314 ఓట్ల మెజారిటీతో భారీ విజయం అందుకున్న డా.కౌడగాని వెంకటేష్.రాజన్న సిరిసిల్ల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్య క్షుని కోసం జరిగిన ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ అధ్య క్షునిగా బోయిన్ పల్లి మండలం రత్నంపేట గ్రామానికి చెందిన కౌడగాని వెంకటేష్ తొమ్మిది వెయిల మూడు వందల పద్నాలుగు ఓట్లతో భారీ విజయం.ఈ సందర్భంగా కౌడగాని వెంకటేష్ మాట్లాడుతూ సోదర భావంతో తోడు నిలిచిన నాయకులకు, యువకులకు, మిత్రులకు ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## కుటుంబ నియంత్రణ వారోత్సవాలు విజయవంతం

**- రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్ర స్థానం**

**సూర్య వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో జిల్లా వైద్యాధికారి డా.వసంతరావు, డి సి ఎస్ హెచ్ డా.పెంచలయ్యల ఆధ్వర్యంలో మగవారికి కోత కుట్టు లేని కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు వారం రోజుల పాటు వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో నిర్వహించారు. మొత్తం 153 ఆపరేషన్లు చేసారు. ఇందులో డా.పెంచలయ్య, డా.వసంతరావు, డా.రమేష్, డా. రవీందర్లు పాలు పంచుకున్నారు. పి హెచ్ సి వైద్యులు డా.దివ్యశ్రీ, డా.సంపత్, డా.రేఖ, డా.శరణ్య, డా.అనిత, డా.రేణు ప్రియ,డా.వేణు మాధవ్ మరియు డా.వేణు గోపాల్ రెడ్డిలు వివిధ గ్రామాల నుండి ఏ ఎన్ ఎం లు ఆశా ల ద్వారా ఈ శిబిరానికి వ్యక్తులను తరలించారు. తొలి రోజు ఈ కార్యక్రమాన్ని ఎంఎల్ఎ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఈ శిబి రాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్ర స్థానంలో నిలిచింది. ఇట్టి కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన జిల్లా కలెక్టరు సందీప్ కుమార్, ప్రాంతీయ ఆసుపత్రి డాక్టర్లు,సిబ్బంది మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది కి సూపెరిండెంట్ డా.పెంచలయ్య కృతజ్ఞతలు తెలియజేసారు.

## అడవుల పరిరక్షణే మానవ మనుగడకు ఆధారం

**- గర్జన పల్లి పాఠశాలలో ప్రపంచ వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవం**

**- పాల్గొన్న ఫారెస్ట్ రేంజి ఆఫీసర్ ఖలీలుద్దీన్**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహి స్తున్న ప్రజాపాలన విజయోత్సవల్లో భాగంగా అటవీశాఖ చందుర్తి రేంజి ఆధ్వర్యంలో మండలంలోని గర్జనపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఖలీల్ఉద్దీన్ మాట్లాడుతూ.. మానవుల స్వార్థ ప్రయోజనాల కోసం ప్రకృతిని నాశనం చేయడం వల్లే అటవీ ప్రాణులకు ప్రమాదం పొంచి ఉందని అన్నారు. అడవిలో స్వేచ్ఛగా తిరగాల్సిన వన్య ప్రాణులు జనావాసాల మధ్యకు రావడానికి మానవులే కారణం అన్నారు. అడవుల పెంపకానికి విద్యార్థులు యువకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు అధికారులు విద్యార్థులతో కలిసి అటవీ పరిరక్షణ ర్యాలీ తీసి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అడవుల, ప్రకృతి పరిరక్షణ ప్రాధాన్యత గురించి చిత్ర లేఖన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్ర



మంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు వెంగళ శ్రీనివాస్, గజన్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అజీమొద్దీన్, బీట్ ఆఫీసర్లు వేణు, లావణ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కు ఘన సన్మానం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం నిజామా బాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్,డైరెక్టర్లు నాయిని ప్రభాకర్ రెడ్డి,అప్పాల నాగభూ షణంలను నాగారంలో రైతు మిత్ర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధ వారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ ఎల్లయ్య మాట్లాడుతూ మార్కెట్ కమిటీ నుండి రైతులకు సేవాలందిస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వ మని అన్నారు.రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు మిత్ర సంక్షేమ సంఘం అధ్యక్షులు దుంపేట నాగరాజు, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బొమ్మెన భాస్కరరావు, మాజీ ఉప సర్పంచ్ సైండ్ల నాగరాజు, బాస శ్రీనివాస్, కొమ్ము మల్లయ్య, కొమ్ము చంద్రయ్య, గడప రమేష్, మేకల ప్రకాష్, కొమ్మ అంజయ్య, మెండ బాలరాజు, సూర ప్రశాంత్, అప్పల భూమయ్య, మధు, బాస దేవరాజు, బాస నారాయణ, పల్లెపు కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## జి ఓ 317 ఉపసంఘంతో ఒరిగింది ఏమీలేదు

### - ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు పర్వత రెడ్డి

**సూర్య జగిత్యాల**

స్థానికత ఆధారంగా సర్దుబాటు చేయకుండా కేవలం స్పౌజ్, మ్యూచువల్, మెడికల్ గ్రౌండ్స్ ఇచ్చినంత మాత్రాన 317 జీవో బాధితులకు న్యాయం చేసినట్లు ఎంత మాత్రం కాదని స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పర్వత రెడ్డి అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రం లోని ఎస్టియు భవన్ లో జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్ అధ్యక్షతన జగిత్యాల జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న పర్వత రెడ్డి మాట్లాడుతూ 317 జి.ఓ. బాధితుల సమస్య పరిష్కారానికి మంత్రివర్గ ఉప సంఘంతో ఒరిగింది ఏమీ లేదని కాలయాపన మాత్రమే జరిగిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టో హామీ మేరకు బేషరతుగా స్థానికత కోల్పోయి ఇతర జిల్లాలకు కేటాయించబడిన ఉపాధ్యాయులను స్థానిక జిల్లాలకు కేటాయించి న్యాయం చేయా



లన్నారు. గెలవగానే స్థానికత ఆధారంగానే ఉద్యోగ ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తామని కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం తక్షణమే అమలు చేయడం ద్వారా 2000 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదా యం చేకూరుతుందని ప్రభుత్వానికి సూచిం చారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించి ఉపాధ్యాయుల ప్రమేయం లేని ప్రత్యేక కమిటీల ద్వారా పర్యవేక్షణ జరగాల న్నారు. తమిళనాడు రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా మధ్యాహ్న భోజన కార్యక్రమం నిర్వహించాలన్నారు. 5 వేల పీఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేసి బి.ఈ.డి, డి.ఈ.డి ఉమ్మడి సీనియార్టీ ప్రాతి పదికన పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని, ఎస్జీటీ ఉపాధ్యాయు లకు పనిభారం తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరికిరణ్, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రవి, రాష్ట్ర కార్యదర్శి సిర్గంచ రవీం దర్, రాజోజి భూమయ్య, జిల్లా ఆర్థిక కార్యదర్శి బండి శ్రీనివాస్, జిల్లా బాధ్యులు మేకల ప్రవీణ్, శివరామకృష్ణ, అఖిల్, రవూఫ్, తిరుపతి చారి, రాజేష్, ప్రభాకర్, రమేష్, వెంకటేష్, గంగాధర్ వివిధ మండల శాఖల అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు పాల్గొన్నారు.

## గ్యారంటీల గారడితో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బొగ శ్రావణి

**సూర్య జగిత్యాల**

గ్యారంటీల గారడితో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ను మోసం చేస్తున్నదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ అప్రజాస్వామిక మోసపూ రిత పాలనలో గోస పడుతున్న బాధితులకు భారతీయ జనతా పార్టీ భరోసా కల్పించేందుకు జగిత్యాల నియోజకవర్గంలో ప్రజావ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ బుధవారం జగిత్యాలలోని కమలా నిలయంలో ఆరు గ్యారం టీల అమలుపై చార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు గ్యారెంటీల గారడితో తెలం గాణ ప్రజలను అనేక రకాలుగా దగా చేస్తు ఇప్పుడు విజయోత్సవాల పేరిట మరిన్ని అబద్ధాల ప్రచారానికి తెరలేపుతోంది అన్నారు. జగిత్యాల



నియోజకవర్గం లో ప్రధాన సమస్య అయిన యావర్ రోడ్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలు ఇప్పటివరకు ముందుకు సాగలేద న్నారు. జగిత్యాల నియోజకవర్గంలో ఒకరు 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. మరొకరు జగిత్యాల అభివృద్ధి కోసమని కాంగ్రెస్ పార్టీలో దొంగ చాటున చేరారు కానీ అభివృద్ధి మాత్రం కాలేదు అని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడిచినా కూడా బీసీ డిక్లరేషన్ కానీ సబ్ ప్లాన్ కానీ అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత పాలనతో తెలంగాణ రాష్ట్రం మరింత అప్పుల ఊబిలోకి కూరుకుపోతుందన్నారు. ఈ కార్యక్ర మంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు రంగు గోపాల్, మండల అధ్యక్షులు నలువాల తిరుపతి, అడెపు నర్సయ్య, రామ్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఆముదరాజు, సిరికొండ రాజన్న, జిల్లా కోశాధికారి సుంకేట దశరథ్ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, జిల్లా అధికార ప్రతినిధి భూమి రమణ, మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్, పూజారి శ్రీనివాస్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, టౌన్ ఇంచార్జ్ మ్యాదరి అశోక్, పవన్ సింగ్, గాదస్ రాజేందర్, సింగం పద్మ, దీటి వెంకటేష్, చెరుకు గంగారెడ్డి, మహేష్ యాదవ్, కందుకూరి లక్ష్మణ్, చిట్యాల రాము నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

### - జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్యా పెగడపల్లి**



విద్యార్థులకు నాణ్యమైన విద్య మౌలిక వసతులు కల్పించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. మండల కేంద్రం లోని ఆదర్శ పాఠశాలను బుధ వారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. విద్యా ప్రమాణాలు, మౌళిక వస తులు, నాణ్యమైన విద్యను అందిస్తున్నారా, ఇంటర్మీడియట్ విద్యార్థులను ఉపద్యాయులు ఏ విదంగా బోధిస్తున్నారని తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 10 వ తరగతి విద్యార్థులకు వంద శాతం



ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయు లు కృషి చేయాలని, వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వంద శాతం ప్రగతి సాధించి, విద్యా బోధనకు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులకు అందించే పరిశుభ్రతతో వండాలని, భోజ నాన్ని పరిశీలించి, నాణ్యమైన అహర పదార్థాలు, తగిన సమయపాలన పాటించాలని అధికారులకు సూచించారు. అనంతరం మండలంలోని ఐతు పల్లి గ్రామంలో ఐకెపి, సహకార సంఘ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.మధు సుధన్, జిల్లా విద్యాధికారి కె. రాము, తహసీల్దార్ బి రవీందర్, ఎంపీడీవో ఎ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఓ మహేందర్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి లక్ష జరిమానా

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామంలో నాటుసారా అమ్ముతూ పట్టుబడిన ఇదునూరి చందు పై కేసు నమోదు చేసి తహసీల్దార్ ముందర ఒక సంవత్సర కాలానికి లక్ష రూపాయలకు బైండోవర్ చేయగా, అతను బైండోవర్‌ను అతిక్రమిస్తు మళ్లీ గుడుంబా అమ్మడంతో అతనిపై కేసు నమోదు చేసి బుధవారం జగి త్యాల రూరల్ తహసీల్దార్ ముందు హాజరు పరిచారు. తహసీల్దార్ విచారిం చి నిందితునికి రూ.1,00,000 జరిమానా విధించారు. అట్టి జరిమానాను ఇదునూరి చందు చలానా కట్టి ఆ రసీదు ను ఎక్సైజ్ సీఐ సర్వేష్‌కు అందించారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎక్సైజ్ సీఐ సర్వేష్ మాట్లాడుతూ జగిత్యాల స్టేషన్ పరిధిలో ఎవరైనా నాటుసారా తయారు చెయ్యడం, కలిగి ఉండటం, అమ్మ డం, రవాణా చెయ్యడం నాటుసారా ముడిసరుకు కలిగి ఉన్నట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## దాసాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్సీ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని 12వ వార్డు ఉప్పరిపేటలో దాసాం జనేయ స్వామి ఆలయంలో బుధవారం విగ్రహ ప్రతిష్టా పన కార్యక్రమ పూజలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో దేవేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సరిత రమేష్ రావు, కౌన్సిలర్ నక్క జీవన్, కాంగ్రెస్ నాయకులు ప్రభా కర్ రావు, రమణ రావు, జమాలకర్ రావు, వినయ్ రావు, గిరిధర్, రమేష్ బాబు ఆలయ కమిటీ సభ్యులు భగవంత రావు, భూమా రావు, విద్యాసాగర్ రావు, కిషన్ రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**సూర్య - కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని భవిత కేంద్రంలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యా ధికారిగంగుల నరేశం మాట్లాడు తూ సమగ్ర శిక్ష విద్యాశాఖ నుండి దివ్యాంగ విద్యార్థులకు అందే సౌక ర్యాలు, ఉపకరణాలు గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఫిజియో థెరపి డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ ఫిజియో థెరపి క్యాంపులు నిర్వహిస్తున్నామని, దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలని తల్లిదండ్రులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆటల పోటీలలో గెలిచినా దివ్యంగ విద్యార్థులకు బహుమ తులు ప్రధానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు B.ఆనందరావు, CH.క్రిష్ణమోహ న్రావు, A.శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల మార్కండేయ వీధి ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు దామోదర్, స్పెషల్ టీచర్ ఉపేందర్, భవిత రిసోర్స్ పర్సన్స్ భాగ్యలక్ష్మి, ప్రవంతి, సాయమ్మ, సి. ఆర్. పి లు పి. గంగాధర్, దేవేందర్, కార్తిక్, సి. సి. ఓ రాజేశ్వర్, శేఖర్‌లు పాల్గొన్నారు.

## ఆరట్టు, సుబ్రహ్మణ్య షష్టి కరపత్రం ఆవిష్కరణ

**సూర్య - కోరుట్ల**



ప్రతి యేటా అయ్యప్ప ఆలయం లో నిర్వహించే ఉత్సవాల్లో భాగం గా ఆరట్టు, సుబ్రహ్మణ్య షష్టి కరపత్రం ఆలయ ప్రధాన అర్చ కులు పాలెపు రాముశర్మ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అయ్యప్ప దీక్ష సీనియర్ గురు స్వామి క్యాతం వేంకయ్య-లక్ష్మి దంపతులు వారి వివాహ వార్షికోత్సవ సందర్భంగా బుధవారం కోరుట్ల పట్టణంలోని అయ్యప్ప స్వామి, జ్ఞాన సరస్వతీ సహిత శనీశ్వర దేవాలయం లో నిర్వహిస్తున్న శాశ్వత అన్నదాన పథకంలో చేరారు. ఈ సందర్భంగా 15,116 రూపాయలు చెల్లించి, సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అయ్యప్ప దేవాలయం కమిటీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి మాట్లాడుతూ, శాశ్వత అన్నదాన పథకంలో చేరిన దాతల పేరు శాశ్వతంగా శిలాఫలకంపై చెక్కించి, అట్టి రూపాయలను యేటా నిర్వహించే పలు ఉత్స వాలలో అన్నప్రసాదానికి వినియోగిస్తామని, దాతలు అధిక సంఖ్యలో చేరా లని భక్తులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధా న, సహాయ కార్యదర్శులు తోట రాజు, కాసు క్రాంతి, ఉపాధ్యక్షులు నిమి షకవి నాగరాజు, గౌరవ సలహాదారులు మరి పెల్లి రవి గౌడ్, పడాల గణేష్, మిట్టపెల్లి నరేందర్, జనార్దన్‌లు పాల్గొన్నారు.

## జగిత్యాలలో స్వల్ప భూకంపం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని పలు ప్రాంతాల్లో బుధవారం ఉదయం 7.28 ప్రాంతంలో స్వల్పంగా భూకంపం సంభవించింది. కరీంనగర్ రోడ్, కృష్ణానగర్, విద్యానగర్, ఇస్లాంపుర, ఉస్మాన్‌పురా తదితర ప్రాంతాల్లో సుమారు 4 సెకన్ల పాటు భూమి స్వల్పంగా కంపించింది. ఈ సంఘటన నేపథ్యంలో, స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు. అయితే జిల్లా అధికారులు ఈ ఘటనపై ఎటువంటి అధికారిక సమాచారం అందించలేదు. భూకంపం ప్రభావం గురించి అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉందని స్థానికులు పేర్కొన్నారు. ప్రమాదం సంభవించిన సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో సమీపంలోని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు.

# బంగ్లాదేశ్ హిందువుల కోసం కదం తొక్కిన హిందూ ఐక్యవేదిక

**- కరీంనగభారీ ర్యాలీ... కలెక్టరేట్ ఎదుట నిరసన**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న నిరంతర దాడులను నిరసిస్తూ కరీంనగర్ హింద వా ఐక్యవేదిక బుధవారం రోజున భారీ నిరసన , ఆందోళన కార్యక్రమం చేపట్టింది. వేలాదిగా తరలివచ్చిన అశేష హిందూ జన సమూ హం తో కరీంనగర్లోని గోపికృష్ణ ఫంక్షన్ హాల్ నుండి ప్రారంభించిన నిరసన ర్యాలీ పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా కలెక్టరేట్ వరకు కొనసాగింది. ర్యాలీ సందర్భంగా బంగ్లాదేశ్ హిందువులను కాపాడండి, రక్షించం డని ప్లకార్డులను ప్రదర్శిస్తూ, నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ వద్ద పీఠాధిపతులు, హిందూ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులు ఏం పాపం చేశారని దాడులు చేస్తున్నారని ప్రశ్నించారు. బంగ్లాదేశ్ లో ప్రజాస్వామ్యం లేదని, హిందువులకు రక్షణ కల్పించమని అడిగినందుకు ఇస్కాన్ స్వామీజీ చిన్మయి కృష్ణ దాస్ ను జైల్లో వేశారని, ఆయనకు అండగా నిలిచిన వారిపై దాడులు చేస్తు మారణ హోమం సృష్టిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా బంగ్లాదేశ్ లో ఇస్లామిక్



తీవ్రవాదుల దాడులు రోజురోజుకీ అధికమయ్యాయన్నారు. హిందువులు, ఇతర మతపరమైన మైనార్టీలపై నిరంతరం దాడులు ,హత్యలు, దోపిడీలు, మహిళలపై అమానవీయ వేధింపులు పెరిగిపోతున్నాయని, ఇవి తీవ్రమైన ఆందోళన కరమైన విషయమని, దీన్ని హిందూ ఐక్యవేదిక తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ముఖ్యంగా బంగ్లాదేశ్ హిందువులు స్వీయ రక్షణ కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో తమ గళాన్ని ఎత్తినప్పుడు , వారి గళాన్ని అణచివేయడానికి బంగ్లాదేశ్ ప్రభుత్వం దుర్మార్గ ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో బంగ్లాదేశ్ లో వరదలొస్తే ఎవరి మతం ఏంటనేది చూడకుండా అన్నం పెట్టిన ఇస్కాన్ పై బంగ్లాదేశ్ నియంత ప్రభుత్వం అణిచివేత ధోరణి అవలంబిస్తుందన్నారు. అందులో భాగంగానే ఇస్కాన్ స్వామీజీ చిన్మయి కృష్ణ దాస్ ను జైల్లో వేసి ఇబ్బంది పెడుతుందన్నారు. స్వామీజీకి అండగా నిలిచిన వారిపై ఉక్కు పాదం మోపుతుందన్నారు. ఇలాంటి చర్యలు సరికావని బంగ్లాదేశ్ ఇప్పటికైనా హిందూ మైనార్టీల పైన జరుగుతున్న దాడులను నివారించడానికి అన్ని విధాలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్ హిందువులకు విశ్వ మానవాళి అండగా నిలబడి సంఘీభావాన్ని వ్యక్తపరచడం అత్యవసరమన్నారు. బంగ్లాదేశ్ మైనారిటీ హిందువుల రక్షణ కోసం, అక్కడి ప్రజలకు అండగా నిలవడానికి, నైతిక మద్దతు అందించడానికి హిందూ ఐక్యవేదిక నిరంతర ప్రయత్నం చేస్తుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ద్వారా భారత రాష్ట్రపతికి వినతి పత్రం సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా కన్వీనర్ అనుమండ్ల రాజిరెడ్డి, కో కన్వీనర్లు డా . రమణాచారి, ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, రామ్ కిరణ్, పి .కిషన్, కిరణ్ సింగ్, ఆది శ్రీనివాసరావు, పీఠాధిపతులు శ్రీశ్రీ సనక సనంద స్వామీజీ, పురాణం మహేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# అంగారిక టౌన్ షిప్ లో అన్ని మౌలిక సౌకర్యాలు కల్పిస్తాం

**- మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం రామకృష్ణాపూర్ కాలనీ పరిధిలోని అంగారిక టౌన్ షిప్ లో నివాసయోగ్యానికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.అంగారక టౌన్ షిప్ లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రామకృష్ణకాలనీ గ్రామంలోని అంగారక టౌన్ షిప్ లో శాతవాహన అర్బన్ డెవలప్మెంట్




నిధులతో గ్రావెలింగ్ పనులు చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూమిని వేలం పాట ద్వారా ప్రజలకు విక్రయించినప్పటికీ ఇక్కడ సౌకర్యాలు కల్పించలేదని అన్నారు. ప్రస్తుతం అంతర్గత రోడ్ల కోసం గ్రావెలింగ్ పనులు చేపట్టామని, రానున్న రోజుల్లో మరిన్ని వసతులు కల్పిస్తామని అన్నారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ టౌన్ షిప్ అభివృద్ధికి రూ.20 కోట్ల నిధుల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదన పంపామని తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పేయ్, అంగారికా టౌన్షిప్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

# రోశయ్య మూడవ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ ఆర్య వైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో లో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మూడవ వర్ధంతి సందర్భంగా టవర్ సర్కిల్ లో రోశయ్య చిత్రపటానికి రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు నివాళులు అర్పించినారు.అనంతరం ఆర్య వైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పేదలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంటు ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ,కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ ఇతర ముఖ్య నేతలు వైద్యుల అంజన్ కుమార్ ఎస్ఆర్ శేఖర్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, రాచర్ల పద్మ, ముక్క భాస్కర్, జొన్నల రమేష్, ప్యాటా రమేష్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఎండి తాజ్ కోడాల రాహుల్ పులి ఆంజనేయులు గౌడ్ పడాల రాహుల్ శ్రావణ్ నాయక్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అబ్దుల్ చర్ల పద్మ రెహమాన్ మల్లికార్జున రాజేందర్ ఆకార భాస్కర్ రెడ్డి హర్ష మల్లేశం బోనాల శ్రీనివాస్ మూల రవీందర్ రెడ్డి కామ్రెడ్డి రాంరెడ్డి వెన్న రాజ మల్లయ్య కర్ర రాజశేఖర్ లింగంపల్లి బాబు ఆకుల ప్రకాష్ పొడి శెట్టి భూమయ్య మేకల నరసయ్య దన్ను సింగ్ చాడకొండ బుచ్చిరెడ్డి మార్షల్ కాసెట్టి శ్రీనివాస్ దీకొండ శేఖర్ హాజీ అందశంకర్ ఇమ్రాన్ శిల్ప వాకర్ శివయ్య శ్రీరాముల రమేష్ సిరిపురం నాగరాజు రాచకొండ ప్రభాకర్ జీడి రమేష్ వాసిమూ కోడూరు రవీందర్ గౌడ్ రాజకుమార్ కుంభాల రాజకుమార్ నెల్లి నరేష్ మంగళ విద్యాసాగర్ రూపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి సరళ రతన్ రాజు నాగుల సతీష్ పర్వత మల్లేశం గందకల్పన సుంకర గణపతి ఖాజా ఖాన్ హసీనా తదితరులు పాల్గొన్నారు.






# భగవతి పాఠశాలలో మంటలేని వంటకాల ప్రదర్శన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భగవతి పాఠశాలలో ఆరోగ్యం పట్ల మనకు ఉండాల్సిన అవగానను గుర్తుచేస్తు మంచి వంటకాలతో మంచి ఆరోగ్యం సాధ్యపడుతుందనే విషయాన్ని తెలియజేయడానికి విద్యార్థులు మంట లేకుండా చేసే వంటకాలను తయారు చేశారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాలల చైర్మెన్ బి. రమణరావు పాల్గొని ప్రారంబించారు. విద్యార్థులు స్వయంగా అప్పటికప్పుడు తయారు చేసిన వంటకాల గురించి ప్రస్తావించారు. నేటి సమాజపు ఆహారపు అలవాట్లలో చాలా మార్పులు వచ్చాయని, పూర్వకాలంలో ఎక్కువగా సహజసిద్ధంగా లభించేటువంటి పండ్లు, కూరగాయలు, రోటిపచ్చడిలను, సిరిదాన్యాలను తీసుకోవడం వల్లనే ఎంతో ఆరోగ్య వంతంగా ఉన్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఎనిమిదవ మరియు తొమ్మిదవ తరగతుల విద్యార్థులు పాల్గొని వివిధ రకాలైన వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. వివిధ రకాల ఆకృతులతో పండ్లు, కూరగాయలను అందంగా తీర్చిదిద్దారు. వీటి వల్ల కలిగే ఆరోగ్య లాభాల గురించి మరియు వారు తయారు చేసిన వంటకాలలో ఉపయేగించిన వస్తువుల గురించి విద్యార్థులు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అండర్ 14 విభాగంలో వెండి పథకం సాదించిన కొంపెల్లి మహాదేవ

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కొంపెల్లి మహాదేవ కామారెడ్డి లో నిర్వహించిన 68వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ సెపాక్ త్రో ఛాంపియన్ షిప్ 2024-25 అండర్ 14 విభాగంలో ఆరవ తరగతి చదువుతున్న కొంపెల్లి మహాదేవం వు ద్వితీయ స్థాయిలో నిలిచి వెండి పథకం సాధించినందున స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అలాగే ఉపాధ్యాయులు అభినందనలు తెలియచేసారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలు క్రీడా స్ఫూర్తిని కలిగిఉండాలని క్రీడలతో దేహదారుఢ్యం మానసిక ఉల్లాసం ఉంటుందన్నారు తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థి తండ్రి కొంపెల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

## 7న సుబ్రహ్మణ్య స్వామి కల్యాణోత్సవం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సుబ్రహ్మణ్య స్వామి జన్మదినం సందర్భంగా ఈ నెల 7 శనివారం రోజున కరీంనగర్ మండలం నగునూర్‌లోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో కొలువై ఉన్న ఉమాసుతుడైన వల్లిదేవసేన సహిత సుబ్రహ్మణ్య స్వామి వారలకు కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరుపతిలు తెలిపారు. ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఉదయం స్వామి వారలకు విశేష అభిషేకం, ఫలపంచామృతాభిషేకం, విశేష హారతి పూజ కార్యక్రమాలు జరుగుతాయని వారు పెర్కోన్నారు. 10గంటలక్కు సుబ్రహ్మణ్య స్వామి వారల కల్యాణోత్సం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని స్వామి వారల కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## పెద్ద సంఖ్యలో అయ్యప్ప మాలధారణ

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం పెద్ద సంఖ్యలో భక్తులు మాల ధారణ గావించారు ఆలయ అర్చకులు గొడవర్తి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో సుమారు 70 మంది భక్తులు అయ్యప్ప మాలను వేసుకుని దీక్షను స్వీకరించారు ఆలయ అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి వారికి మాలలు వేశారు ఇప్పటికే ఆలయ పరిధిలో సుమారు 400 మంది మాల ధారణ చేసినట్లు తెలిపారు ఆలయంలో నిత్య లక్ష్మీ గణపతి హోమం తో పాటు మాలదారులకు బిక్ష కార్యక్రమం కొనసాగుతున్నదని శ్రీనివాస శర్మ తెలిపారు.

# క్రీడలతోనే స్నేహం.. ఉల్లాసం

## -ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చేందుకే సీఎం కప్ పోటీలు -కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**
క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చేందుకే సీఎం కప్ పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తున్నదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా జిల్లాలో సీఎం కప్ పోటీల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు, జిల్లాలో సీఎం కప్ 2024 క్రీడోత్సవాలు ఈ నెల 7 నుండి జనవరి 2 వరకు 36 ఈవెంట్స్ లో పోటీలు నిర్వహిస్తున్న సందర్భములో జిల్లా కమిటీ సభ్యులతో సమావేశామును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ సీఎం కప్పును ఆయ గ్రామాలకు, మండలాలకు కేటాయించిన ఆటలను ఆయా క్రీడా ప్రాంగణాలలో విజయవంతముగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న క్రీడ మైదానాలను ఉపయోగించుకొని జిల్లాకు కేటాయించిన వివిధ ఆటలను అడిపిస్తూ, అధనంగా టేబుల్ టెన్నిస్, క్యారం బోర్డ్, టైక్వాండో, కరాటే, పవర్ లిఫ్టింగ్, చెస్ మొదలగు ఆటలను కూడా ఆడించాలని



అన్నారు. ఆయా క్రీడల్లో ప్రథమ, ద్వితీయ,మరియు తృతీయ బహుమతిలను కేటాయించి గోల్డ్, సిల్వర్ మరియు బ్రాంజ్ మెడల్స్ కూడా విజేతలకు అందజేయాలని కోరారు. జిల్లా విద్య శాఖధికారి ఇందుకు అవసరమైన పీడీ మరియు పిఈటీలను ఆయ ఈవెంట్ ల వారిగా జరుగు పోటీలకు కేటాయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో యువజన మరియు క్రీడా శాఖ అధికారి రాందాస్, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తే అరెస్టులా

## - కాంగ్రెస్ పాలనలో సబ్బండవర్ణాలకు మిగిలింది వేదనే - మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**సూర్య-గోదావరిఖని:**
ప్రజా పాలన విజయోత్సవాల పేరుతో ఏడాది వైఫల్యాలను దాచే కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ప్రశ్నిస్తే తమను అక్రమంగా అరెస్టు చేసి తమ గొంతు నొక్కుతుందని రామగుండం మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఏడాది క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ ప్రధాన చౌరస్తా లోని టిబిజికెఎస్ కార్యాలయం ఆవరణలో కాంగ్రెస్ ప్రజా వంచన నిరసనగా దీక్ష జరిగింది. ఈ దీక్ష శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి జైపూర్ ఠాణా కు తరలించారు. ఈ సందర్భంగా చందర్ మాటా డుతూ నిర్బంధాలలో, కూల్చివేతలలో, హత్యలు, అత్యాచారాలలో, రైతుల కష్టాలలో, రైతుల ఆత్మహత్యల్లో, గురుకులాల విద్యార్థుల



మరణాలలో, ధర్నాలు, లాఠీచార్జీలు, అక్రమ అరెస్టులలో, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యల్లో, పోలీసు కానిస్టేబుళ్ల ఆందోళనల్లో, జర్నలిస్టుల మీద దాడుల్లో తెలంగాణ రెయిజింగ్ అవుతోందని అన్నారు. కూల్చివేతలు.. తొలగింపులు.. ఎగవే తలు.. హడావుడి నిర్ణయాలు.. అసంబద్ధ విధా నాలు.. బెదిరింపులు.. నిర్బంధాలు.. అరెస్టులు.. అర్ధరాత్రి ఆగడాలు.. వెరసి కూలిన పేదల బతుకులు ఆవిరైన ఆశలు, రోడ్డుపాలైన జీవితాలు, గాల్లో కలుస్తున్న విద్యార్థుల ప్రాణాలు, కల్లలైపోతున్న నిరుద్యోగుల కలలు, కంటిమీద కునుకులేని రాత్రులతో ప్రజాపాలన ఏడ్చులతో సాగుతుందని ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, ఉద్యోగార్థులు, దగాపడ్డ రైతులు, దాడులకు గురవుతున్న దళిత, గిరిజనులు, దివ్యాంగులు, అంగన్‌వాడీలు, ఆటోవాలాలు ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కరేమిటి సబ్బండవర్గాలు కాంగ్రెస్ పాలనలో కంటతడి పెడుతున్నారని చందర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అబద్దాల హామీలతో అధికారంలోకి వచ్చి ఆ హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, సంవత్సర కాలంగా చేసిందేమీ లేక.. తప్పులు కప్పిపుచ్చుకునేందుకు అప్పులు అంటూ తప్పుడు కూతలు కూస్తున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలని చందర్ పిలుపు నిచ్చారు. అరెస్టులకు భయపడేది లేదని, ప్రజల కు ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు ప్రజలు, రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని చందర్ స్పష్టం చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు శాంతియుత ంగా నిరసన దీక్షను కొనసాగించారు. ఇంకా ఈ కార్య క్రమం లో బీఆర్ఎస్ నాయకులు గోపు ఐలయ్య యాదవ్, నారాయణదాసు మారుతి, బొడ్డుపల్లి శ్రీనివాస్, జక్కుల తిరుపతి, పిల్లి రమేష్, జిద్దన్, సట్టు శ్రీనివాస్, కుడుదుల శ్రీనివాస్, దాసరి అనంద్, కొడి రామకృష్ణ, సారయ్య, జిట్టవేన ప్రశాంత్ కుమార్, ఆవునూరి వెంకటేష్, ఒడేలుపాల్గొన్నారు.

# గోదావరి పరివాహక ప్రాంతాల్లో భూప్రకంపనలు

## -సింగరేణి బ్లాస్టింగ్ అనుకున్నారు -ఉలిక్కిపడ్డ ప్రజలు... ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి

## -ఇంట్లో నుంచి బయటకు వచ్చిన జనం -ఇరుగు పొరుగు వారితో భూకంపం పై ముచ్చటించుకున్న ప్రజలు

**సూర్య, సెంటినరీ కాలనీ**
తెలంగాణ రాష్ట్రంలోని ప్రధానంగా సింగరేణి గోదావరి పరివాహక ప్రాంతాల్లో బుధవారం తెల్లవారుజామున కొద్దీ క్షణాలు భూమి కంపించింది. ఉదయం 7:27 గంటల సమయంలో సుమారు కొన్ని సెకన్ల పాటు భూ ప్రకంపనలు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో గోదావరి పరివాహక ప్రాంతాలతో పాటు తదితర చోట్ల చోటు చేసుకున్నాయి. భూప్రకంపనలు కొలమానం ప్రకారం రిక్టర్ స్కేల్ పై 5.3 గా నమోదైంది. కాగా సింగరేణి ప్రాంతంలో ప్రతి రోజు ఓపెన్ కాస్ట్ బ్లాస్టింగ్ ల మూలంగా భూప్రకంపనలు వస్తూ ఉంటాయి. ఈ బ్లాస్టింగ్ల మూలంగానే ఈ ప్రకంపనలు అనుకున్నారు. కానీ బ్లాస్టింగ్ కాదు భూకంపం అని అందరూ తెలుసుకున్నారు. భూప్రకంపనలు చోటు చేసుకోవడంతో ఒక్కసారిగా జిల్లా ప్రజలు ఉలిక్కిపడ్డారు. ఈ భూకంపం ప్రభావంతో ఇండ్లలోని ఇంటి సామాగ్రి కదలడం...కొన్ని చోట్ల కింద పడడం జరిగింది. ఈ హఠాత్తు పరిణామంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఆ కొన్ని సెకండ్ల భూప్రకంపనల ప్రభావంతో ఇండ్లలో ఉన్న వారు...పై అంతస్తులో ఉన్న వారు ఒక్కసారి ఏమి జరుగుతుందో తెలియని డోలాయమాన పరిస్థితుల్లో ఇంట్లో నుంచి బయటకు పరుగులు పెట్టారు. భూప్రకంపనల తీవ్రత సీసీ కెమెరాల్లో నమోదైంది. భూమి కంపించిన ఆ సమయంలో వాహనాల్లో ప్రయాణించే వారు...వాహనాలు నడిపే వారు సైతం ఎం జరుగుతుందో తెలియక షాక్ కు గురయ్యారు. భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్ పై 5.3 గా నమోదైందని, భూమికి సుమారు 40 కిలోమీటర్ల లోతులో ప్రకంపనలు చోటు చేసుకున్నాయని, దీంతో భూమి పైకి స్వల్ప భూప్రకంపనలు మాత్రమే వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలాజి ప్రకటించింది. 40 కిలో మీటర్ల లోతుల్లో భూప్రకంపనాలు రావడం వల్ల పెద్దగా నష్ట ప్రభావం చోటు చేసుకోలేదని, అదే భూప్రకంపనాలు 10 కిలోమీటర్ల లోతులో వస్తే ప్రభావం తీవ్రంగా ఉండేదని వెల్లడించింది. 20 ఏళ్ల తర్వాత బలమైన భూకంపం అని తేల్చింది.

**మళ్ళీ భూప్రకంపనాలు వచ్చే అవకాశం:-**
రానున్న రోజుల్లో మరోసారి తెలంగాణ రాష్ట్రంలో పలు చోట్ల భూప్రకంపనాలు వచ్చే అవకాశం ఉందని ఎన్. జీ. ఆర్. ఐ సంస్థ శాస్త్రవేత్త శేఖర్ హెచ్చరించారు. ఈ రోజు వచ్చిన భూప్రకం పనలు కంటే రాబోయే భూప్రకంపనలు తీవ్రత చాలా తక్కువగా ఉంటుందని వెల్లడిం చారు. అలాగే ఎవరైనా పాత భవనాల్లో, పగుళ్ళు బారిన గోడల గల ఇండ్లలో నివాసముంటే ఖాళీ చేయడం మంచిదని సూచించారు.



# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఇంటలిజెన్స్ హైదరాబాద్ ఎస్పీ శిరీష

**సూర్య, మల్యాల**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని ఇంటలి జెంట్ హైదరాబాద్ ఎస్పి శిరీష కుటు ంబం సమేతంగా గురువారం దర్శిం చుకున్నారు ఎస్పి శిరీష కు ఆలయ అర్చకులు అధికారులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ హరి హరనాథ్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ ఆలయఅర్చకులు పాల్గొన్నారు

# వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

## - పట్టించుకోని అధికారులు

**సూర్య, గంభీరావుపేట**
మండలంలోని ఎస్బిఐ ఎటిఎం ఎదురుగా మిషన్ భగీరథ పైపు పగిలి నీరు వృధాగా పోతోంది.నెలల తరబడి మిషన్ భగీరథ పైపులైను పగిలి నీరు వృధాగా పోతున్న అధికారులు పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పైపులైన్ లీకేజీ కి మరమ్మతులు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు



# పోటీ పరీక్షల ఆశావాహులకు వివిఆర్ చేయూత

## - B.ed, D.ed అభ్యర్థులకోసం టెట్ ఉచిత కోచింగ్

## - టీఎన్జీఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా ప్రారంభించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**
వివిఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న బిఈడ్, డీ ఈడ్ అభ్యర్థులకు ఉచిత టెట్ కోచింగ్ తరగతులను నిర్వహిస్తున్నట్లు పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్రెడ్డి స్పష్టం చేశారు... బుధవారం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నరేందర్ రెడ్డి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు బాసటగా నిలిచేందుకు వివిఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ నిర్వహిస్తుమని .. ఈరోజు నుండి 30 రోజుల పాటు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిపుణులైన అధ్యాపకులచే శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలనికోరారు..పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించానని.. పర్యటనలో భాగంగా చాలా మంది నిరుద్యోగులు వారి సమస్యలను తనకు వారి సమస్యలు తన దృష్టికి తీసుకు వచ్చారని.. వారి అభ్యర్థన మేరకు.. ఉచితంగా అల్ఫోర్స్ ఈ క్లాస్ యాప్ ను అందజేయగా అందులో ఇప్పటికే 50వేల మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు అందులో 56 పోటీ పరీక్షలకు సంబంధించి స్టడీ మెటీరియల్ ఉంచినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమం లో కిడ్స్ ట్యుటోరియల్ నిర్వాహకులు సత్యం,టీచర్స్ అకాడమీ నిర్వాహకుడు చందు, రావమల్ల రాజు, కేశిపెద్ది శ్రీధర్ రాజు, దొగ్గల శ్రీధర్, సిరిసెట్టి రాజేష్ పాల్గొన్నారు.



# స్టేట్ ఆడిట్ శాఖ రాష్ట్ర సంచాలకుడిని సన్మానించిన టిఎన్జీవోల జిల్లా నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్టేట్ ఆడిట్ శాఖ రాష్ట్ర సంచాలకులు మార్తినేని వెంకటేశ్వరరావు వారి అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి సభకు వెళ్లుకుంటూ మధ్య మార్గంలో కరీంనగర్ లో టీఎన్జీవోల భవనానికి విచ్చేయడం జరిగింది.ఈ సందర్భంగా టిఎన్జీవోల జిల్లా సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర సంచాలకులు మార్తినేని వెంకటేశ్వంరావుని, పోరిక రాము డిప్యూటీ డైరెక్టర్ వరంగల్ ,వేణు మాధవ రెడ్డి డిప్యూటీ డైరెక్టర్ మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కరీంనగర్, సిహెచ్ రంజిత చికిలం ఎగ్జామినేషన్ ఆఫ్ అకౌంట్ డిప్యూటీ డైరెక్టర్ నిజామాబాద్, రాజ్ కుమార్ని సాదరంగా స్వాగతం పలుకుతూ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా షాలువాతో సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులు మార్తినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత సంవత్సరం నుండి ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో ప్రభుత్వం సఫలమైందని వారు కొనియాడారు. అదేవిధంగా రైతులకు అండగా ఉంటూ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని నిరూపించుకోవడంలో సఫలమైందని వారు కొనియాడారు. ఈ సందర్భంగా స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన ఉద్యోగుల సమస్యలపై వారు సానుకూలంగా స్పందిస్తూ అట్టి సమస్యలను వెంటనే తీర్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఇటీవల తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ కరీంనగర్ జిల్లాలో జాయింట్ సెక్రటరీగా పదవీ అర్హత పొందిన సిహెచ్ జోయల్ ని అదేవిధంగా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి కార్యదర్శి శంకర్ని రాష్ట్ర సంచాలకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి సంగం లక్ష్మణరావు అర్బన్ అధ్యక్షులు సర్దార్ హర్మిందర్ సింగ్ అరసవెల్లి రాజేశ్వరరావు వంశీ అల్లే శ్రీనివాస్ లక్ష్మీకాంతయ్య పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి శాస్త్ర ప్రదర్శనలో ఆర్విన్ ట్రీ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జిల్లా స్థాయి శాస్త్ర ప్రదర్శన, సెమినార్ పోటీలు సెయింట్ జార్జ్ పాఠశాలలో 3రోజుల పాటు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం విద్యార్థులు శాస్త్రం పట్ల ఆసక్తిని పెంచడం,వారి సృజనాత్మకతను ప్రోత్సహించడం లక్ష్యంగా, ఉత్సాహపూర్వకంగా జరిగింది.ఈ ప్రదర్శనలో ఆర్విన్ ట్రీ పాఠశాల రెండు బహుమతులను గెలుచుకుంది. ఆరవ తరగతి విద్యార్థిని ఎన్.నియా నీటి శుద్ధీకరణ ప్రక్రియను ప్రదర్శించి, వివరించి మూడవ బహుమతి సాధించడంతో పాటు, రాష్ట్ర స్థాయి పోటీలకు కూడా సెలెక్ట్ కావడం అభినందనీయం. మరోవైపు 9వ తరగతి విద్యార్థిని ఈ వైష్ణవి మిల్లెట్స్ (చిరుధాన్యాల) గురించి ఉన్నతమైన అవగాహనతో మిల్లెట్స్ ప్రాముఖ్యతపై సెమినార్లో మూడవ బహుమతి గెలుచుకుంది. ఈ విద్యార్థుల ప్రదర్శనకు మంచి ప్రశంసలు లభించాయి. ఈ విజయాలు విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబిస్తాయి పాఠశాల తరఫున వారి శాస్త్ర సంబంధిత ప్రదర్శనలు ప్రోత్సహించడంలో సైన్స్ టీచర్స్ జె.శివ నాగేశ్వర్, ఎం.శ్వేత కృషి కూడా ప్రశంసనీయమైనది. పాఠశాల చైర్మన్ బి. రమణ రావు విద్యార్థుల సృజనాత్మక శక్తికి, ప్రతిభ ఎంతో గొప్పదని అభినందించారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ మంకమ్మతోట సౌజన్యంతో కంటి ఆపరేషన్లు

**సూర్య కరీంనగర్ టౌన్**




నల్లగొండ గ్రామపంచాయతీ తిమ్మాపూర్ మండలంలోని ప్రజలకు (పేషెంట్లు) ఉచిత నేత్ర శస్త్ర చికిత్సలు చేయించు నిమిత్తము లయన్ బూర్ల విద్యా సాగర్ mjf అధ్యక్షులు, లయన్ అంబటి రవీందర్ రాజు కార్యదర్శి, లయన్ గుండోజు లక్ష్మయ్య, కన్వీనర్ లయన్ శంకరయ్య, పొల్సాని సత్యనారాయణ రావు మాజీ చైర్ పర్సన్ నల్లగొండ నరసింహ స్వామి దేవస్థానం, నేతాజీ యూత్ అసోసియేషన్ రేకుర్తి లయన్స్ కంటి ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో కంటిపొర(శుక్లాలు) పరీక్షలు నిర్వహించి (26) మందిని ఎంపిక చేసి ఆపరేషన్ నిమిత్తము రేకుర్తికి పంపగా అందులో 18మంది (పేషెంట్లకు) ఉచితముగా కంటి పొర (శుక్లాలు )ఆపరేషన్ చేసినారు.ఆపరేషన్ జరిగిన తదుపరి రోజు అనగా నేడు వారిని డిశ్చార్జ్ చేసి రేకుర్తి కంటి ఆసుపత్రి బస్సు లోనే 18 మందికి వారి సహాయకులకు ఆపిల్ పండ్లు వితరణ చేసిన తర్వాత అందరిని ఆసుపత్రి బస్సులోనే తిరిగి క్షేమంగా నల్లగొండ గ్రామంనకు పంపనైనది.ఈ కార్యక్రమంను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి లయన్స్ క్లబ్ ఆఫ్ మంకమ్మతోట అధ్యక్షులు బూర్లవిద్యాసాగర్,కార్యదర్శి అంబటి రవీందర్ రాజు, కోశాధికారి పాత విశ్వనాథం ధన్యవాదములు తెలిపారు.

## సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని సుడా చైర్మన్ కు వినతి

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ నుండి రామకృష్ణ కాలనీ నూస్తూపూర్ వరకు హైవే రోడ్డుపై సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల అంజి,దావు సంపత్ రెడ్డి, కొమ్మెర మల్లారెడ్డి, ఆవుల మహేశ్చంద్ర,మాచర్ల శ్రీనివాస్,గుండి భూమయ్య, అలవాల కుమార్, దావు అనిల్, అలవాల అనిల్, అలవాల సంపత్, అలవాల గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సిఎం సభకు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, హుజురాబాద్**



పెద్దపల్లిలో నిరుద్యోగ విజయోత్సవ సభకు హుజురాబాద్ నుండి బుధవారం కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పెద్దపల్లి సిఎం సభకు తరలి వెళ్లే వాహనానికి హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు జెండా ఊపి ప్రారంభించారు. సిఎం సభకు భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగులు తరలి వస్తున్నారని ఆయన అన్నారు. సిఎం సభ విజయవంతంను చూసి ప్రతిపక్షాలకు కళ్ళు బైర్లు కమ్మాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, దొంత రమేష్, మిడిదొడ్డి రాజు, ఉప్పు శ్రీనివాస్ పటేల్, కేఆర్ బిక్షపతి, విష్ణు దాస్ గోపాలరావు, అప్సర్, తౌసిఫ్, ఆలేటి సుశీల, యేముల పుష్పలత, సునీత, రేణుక, మల్లీశ్వరి, జరీనా తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగు వల్ల రెండింతల ఆదాయం

**- మండల వ్యవసాయ అధికారి సిహెచ్ గణేష్**

**సూర్య, వీణవంక**



ఆయిల్ ఫామ్ సాగు వల్ల రైతులకు రెండింతలా ఆదాయం రావడం జరుగుతుందని వీణవంక మండల వ్యవసాయ అధికారి సిహెచ్ గణేష్ తెలిపారు. వీణవంక మండలం చల్లూరు రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల వ్యవసాయ అధికారి సిహెచ్ గణేష్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు వల్ల రెండింతలా ఆదాయం రావడం, వరి పంట తప్ప అన్ని పంటలు అంతర పంటలుగా సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఆయిల్ ఫామ్ లో ఎరువులు, పురుగుల మందులు తక్కువ వాడకం జరుగుతుందని, దీని వలన రైతు మంచి ఆదాయం పొందవచ్చని తెలిపారు. గత మూడు నెలల్లోనే టన్నుకు 6 వేలకు పైగా పెరిగిందని, అక్టోబర్ నెల ఆయిల్ ఫామ్ గెలలు టన్ను ధర రూ. 19,144 ఉండగా నవంబర్ నెలలో రూ. 1269 పెరిగి రూ. 20,413 గా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రాకేష్, అచ్యుత్, శ్రావణ్, సంగీత, గౌతమి, లోహియా కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు

**- ప్రణవ్ ఆధ్వర్యంలో భారీగా తరలిన హుజురాబాద్ ప్రజలు**

**సూర్య జమ్మికుంట**



అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులు తెలుపుతూ, నిరుద్యోగులు, రైతుల గురించి ఆలోచించి అటు నిరుద్యోగులకు భరోసా ఉద్యోగ నియామక పత్రాలు ఆందజేస్తూ,రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు.బుధవారం పెద్దపల్లిలో జరిగిన యువ వికాస సభకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లిలో జెండా ఊపి బస్సులను ప్రారంభించారు.ఈ సభకు పెద్దఎత్తున హుజురాబాద్ నుండి యువత, రైతులు, కాంగ్రెస్ శ్రేణులు బయలుదేరారు.ఈ సభతో కాంగ్రెస్ పార్టీలో మరింత జోష్ పెరిగింది. నిరుద్యోగులకు యాభై ఐదు వేల పై చిలుకు ఉద్యోగాలు ఇచ్చామని, రైతులకు రుణమాఫీ,బోనస్ ఇస్తూ మరింత బాధ్యతగా ముందుకు వెళ్తామనీ ఈ సభ ద్వారా స్పష్టమైందని తెలిపారు.రానున్న నాలుగేళ్లలో మరింత బాధ్యతగా పనిచేస్తామని తెలిపారు.

## హుజురాబాద్‌లో స్వల్ప భూకంపం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణం, మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఉదయం స్వల్పంగా భూమి కంపించింది. హుజురాబాద్ పట్టణంలో ఉదయం 7.26 నిమిషాలకు మూడు సెకండ్ల పాటు భూమి కంపించింది. భూమి కంపించడం వల్ల ఇంట్లోని వస్తువులు కంపించాయి. దీంతో ఆందోళన చెందిన ప్రజలు ఇంటి నుంచి బయటికి వచ్చారు. 20 సంవత్సరాల తర్వాత భూకంపం రావడం ఎలాంటి నష్టం వాటిల్లకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. పట్టణంలోని మామిండ్లవాడ, మార్కెట్ ఏరియా, విద్యానగర్, కాకతీయ కాలనీ, ఇందిరా నగర్ కాలనీ, బృందావన్ కాలనీ, పద్మా నగర్, గాంధీనగర్ లతో పాటు ఇప్పల నర్సింగాపూర్, జూపాక, చెల్పూర్ తదితర ప్రాంతాల్లో స్వల్పంగా భూమి కంపించినట్లు ప్రజలు తెలిపారు.

## వ్యాసరచన పోటీలో పారామిత విద్యార్థుల ప్రతిభ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రజా పరిపాలన వారోత్సవాలలో భాగంగా ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ దినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లాలోని రాజీవ్ గాంధీ డీర్ పార్క్ లో, అల్గునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్లో 8వ మరియు 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అనే అంశం పై వ్యాసరచన పోటీలను నిర్వహించారు.దీనిలో పారమిత వరల్డ్ పాఠశాలకు చెందిన కె. శ్రీ హర్ష (తొమ్మిదవ తరగతి) మొదటి బహుమతి, కే. నాని (తొమ్మిదవ తరగతి) రెండవ బహుమతి,సూర్యతేజ (8వ తరగతి ) మూడవ బహుమతి గెలుపొందారు.వీరికి డీఎఫ్ఓ కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా సిహెచ్ బాలమణి ఐ ఎఫ్ ఎస్ ఫారెస్ట్ ఆఫీసర్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓతో పాటు శౌకత్ హుస్సేన్ ఎఫ్ ఆర్వో, డిప్యూటీ రేంజర్ ఆనంద్ కుమార్, అటవీశాఖ సిబ్బంది పారమిత వరల్డ్ స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తూ పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ ప్రసాద్ రావు ప్రతి విద్యార్థి తన వంతుగా కనీసం 10 మొక్కలను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమములో పాఠశాల డైరెక్టర్ వి.యు.ఎం ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని విజేతలను అభినందిస్తూ, తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## జాతీయ స్థాయి హాకీ క్రీడాకారినీలకు అభినందన

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల హుజురాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి బాలబాలికల హాకీ క్రీడోత్సవాల్లో పాల్గొని జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన నిమ్మటూరి మిథున, మాటూరి అవిఘ్న లను బుధవారం అభినందించారు. హుజురాబాద్ పట్టణంలోని మాంటిస్సోరి హైస్కూల్‌లో చదువుతున్న వారిద్దరిని మాంటిస్సోరి అకాడమిక్ డైరెక్టర్ విష్ణు మహంతి, భరత్ కుమార్, డైరెక్టర్ షాజు థామస్, ప్రిన్సిపాల్ గీతా షాజులు అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా తమ ప్రతిభను చూపాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ గంద్ర సుధాకర్ రెడ్డి, నూకల శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక ట్రాక్టర్‌ల పట్టివేత

**సూర్య గంగాధర**



గంగాధర మండలంలోని గర్శకుర్తి గ్రామానికి కొత్తపల్లి మండలం ఖాజీపూర్ గ్రామ వాగు నుంచి బుధవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు గంగాధర ఎస్సై జి నరేందర్ రెడ్డి తెలిపారు. డ్రైవర్‌లు ఉదయ్, ఇల్లందుల అరుణ్ కుమార్‌లతో పాటు ట్రాక్టర్ల యజమానులు సతీష్, దాసరపు వెంకటేష్‌లపైన కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, హుజురాబాద్**

తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలు వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వాణిజ్య పన్నుల శాఖలో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్లను సీనియర్ అసిస్టెంట్లుగా వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని, సీనియర్ అసిస్టెంట్లకు ఏసిటిఓ ప్రమోషన్ వెంటనే ఇవ్వాలని కోరారు. తమ సమస్యల పరిష్కారం కోసం సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి శ్రీధర్ బాబుకు, ఇతర ముఖ్య అధికారులకు ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేసిన ఫలితం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# మంత్రి పొన్నంను కలిసిన టీజీవో సంఘ నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఇటీవల తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ కరీంనగర్ జిల్లా ఎన్నికలల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన టీజీవో సంఘ నాయకులందరూ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి సంఘ సభ్యులను పరిచయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నూతనంగా ఎన్నికైనటువంటి గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు మడిపల్లి కాళీచరణ్ గౌడ్ని, కార్యదర్శి డా.అరవింద్ రెడ్డిని వారి కార్యవర్గాన్ని అభినందిస్తూ ఉద్యోగులందరూ ప్రభుత్వానికి అండగా ఉంటు రాబోయే రోజుల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలన్నిటిని ఉద్యోగుల ప్రజలకు



అందచేసి ప్రభుత్వానికి, ఉద్యోగులకు మంచి పేరు తీసుకురావాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా టిఎన్జీవోల నాయకులు, టీజీవో నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి మండలికి శుభాకాంక్షలు తెలిపారు.గత సంవత్సరం నుండి ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో ప్రభుత్వం సఫలమైందని అదేవిధంగా రైతులకు అండగా ఉంటూ రైతుప్రభుత్వం అని నిరూపించుకోవడంలో సఫలమైందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగేం లక్ష్మణరావు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ నాగరాజు లైబ్రేరియన్ రామ్మోహన్ వెంకటేశ్వర రావు రామచంద్రారెడ్డి రాజేశ్వరి గడ్డం సుధాకర్ లక్ష్మీనరసింహారావు రోహిత్ వీణ మమత అభినయ్ రెడ్డి రాజు కొండల్ రెడ్డి రాజమహేందర్ రెడ్డి చంద్రకళ రాజశేఖర్ రెడ్డి రాజశేఖర్ జోయల్ రాకేష్ హమీద్ షా రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల విహారయాత్ర పై రాజకీయం చేయడం అజ్ఞానం

**- బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశిపెద్దీ శ్రీధర్ రాజు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఇటీవల కొంతమంది నరేందర్ రెడ్డికి వస్తున్న పట్టభద్రుల ఆదరణ ను చూసి ఓర్వలేక అసత్య ఆరోపణ చేస్తున్నారని, దీనిని పట్టభద్ర ఓటర్ల తో పాటు విద్యార్థి తల్లిదండ్రులు ప్రజలు గమనిస్తున్నారని శ్రీధర్ రాజు అన్నారు.విద్యార్థుల మానసిక ఉల్లాసానికి సంబంధించిన విహారయాత్ర పై కూడా రాజకీయం చేయడం కొంతమంది అవివేకమని అన్నారు.ఇటీవల నరేందర్ రెడ్డి నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాము విజయవంతం కావడం చూసి కొంతమంది జీర్ణించుకోలేక ఆయన పైన బురద జలే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.గడచిన పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో నడుస్తున్న ఆంధ్ర ప్రాంత విద్యాసంస్థల పైన ఏ ఒక్కరోజు కూడా ప్రశ్నించని కొంతమంది ఆంధ్ర విద్యాసంస్థల తొత్తులు ఈ రోజున ఉత్తర తెలంగాణలో అనేక మంది విద్యార్థుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఆల్ఫోర్స్ విద్యా సమస్థలపై ఆరోపణ చేయడం హాస్యాస్పదమని అన్నారు.కరీంనగర్ జిల్లాలో గడిచిన నెల రోజులుగా విద్యార్థులను విహారయాత్రలకు అనేక విద్యాసంస్థలు తీసుకువెళ్తున్నాయి, విద్యార్థుల మానసిక ఉల్లాసం కోసం ఇలాంటి విహారయాత్రలు విద్యార్థి జీవితంలో బాగమని, పాఠ్యాంశంలో భాగమని గుర్తించలేని కొంతమంది అజ్ఞానుల ఆరోపణలు వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసిన నరేందర్ రెడ్డి గెలుపు ఆపలేరు అని శ్రీధర్ రాజు అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు రాచమల్లు రాజు,దొగ్గలి శ్రీధర్,సిరిశెట్టి రాజేష్ గౌడ్,నారోజు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా దళిత రైట్స్ మూమెంట్

**- 2వ జాతీయ మహాసభలను విజయవంతం చేయండి**

**- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




కరీంనగర్ బద్దం ఎల్లారెడ్డి భవన్లో (DHPS) దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నక్క మల్లేశం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశముకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి లక్ష్మణ్ హాజరై వారు మాట్లాడుతూ ఏఐడీఆర్ఎం ఆల్ ఇండియా దళిత్ రైట్ మూమెంట్ అఖిలభారత దళిత హక్కుల ఉద్యమం 2 వ జాతీయ మహాసభలు 2025 జనవరి 5, 6, 7 తేదీలలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్ ఖైరతాబాద్ హైదరాబాదులో నిర్వహించడం జరుగుతుంది.జనవరి 5న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కరపత్రాలు ఆవిష్కరించి పిలుపునివ్వడం జరిగింది. అనంతరం DHPS జిల్లా ప్రధాన కార్యదర్శి బొయిని తిరుపతి మాట్లాడుతూజనవరి 5న జరిగే బహిరంగ సభకు జిల్లాలోని అన్ని మండలాల నుంచి దళితులు పెద్ద ఎత్తున హాజరు కావాలని జాతీయ స్థాయి మహాసభను హైదరాబాదులో నిర్వహించడం ఎంతో గర్వకారణం కావున జిల్లా నుండి అధిక సంఖ్యలో దళితులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని తిరుపతి,వైస్ ప్రెసిడెంట్ నక్క మల్లేష్, వ్యవస్థాపక అధ్యక్షులు బోయిని అశోక్,మండలల అధ్యక్షులు కవ్వంపల్లి కొమురయ్య,పర్నంది రాజకుమార్,గంగాధర రాగు,కొలిపాక మల్లేశం, కొలిపాక వినోద్, కనుకుంట్ల లక్ష్మణ్, కనకం దేవిడ్, మామిడి భీమయ్యలు పాల్గొనడం జరిగింది.

## గురుకుల బాటతో కాంగ్రెస్‌కు వణుకు

**- కంచర్ల రవి గౌడ్**

**సూర్య సిరిసిల్ల టౌన్**




భారత దేశ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా సంవత్సర కాలంలో 53 మంది విద్యార్థులు మరణించడం జరిగిందని సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కంచర్ల రవి గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండి పడ్డారు.ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇన్ని సంఘటనలు జరిగిన ప్రభుత్వానికి కనువిప్పు కలగడంలేదని అన్నారు.భారత రాష్ట్ర సమితి నాయకులు గురుకులాల బాటలో భాగంగా హాస్టల్ సమస్యలను తెలుసుకోవడానికి వెళ్తే మమ్మల్ని సంఘ విద్రోహులుగా అడ్డుకొని అరెస్టు చేయడం దారుణమని అన్నారు.దేశంలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా 53 మంది విద్యార్థులు మరణించారని, 1500 మందికి పైగా ఆసుపత్రి పాలయ్యారనీ ఇంతకంటే దారుణం ఇంకొకటి ఉంటుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.అక్రమ అరెస్టులతో, లాఠీలతో ప్రజా ఉద్యమాలను అడ్డుకోలేరనీ గురుకుల బాటతో కాంగ్రెస్‌కు వణుకు మొదలైందని విమర్శించారు.గురుకుల పాఠశాలలో, హాస్టల్లో అధికారులతో సమీక్ష నిర్వహించాలని రివ్యూ చేయాలని బిఆర్ఎస్ పార్టీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గురుకుల బాటా చేపడితే అక్రమ అరెస్టులకు భయపడేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విద్యార్థులకు కేటీఆర్, బిఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని ఇలాంటి సంఘట నలు పునరావృతం కాకుండా జాగ్రత్త వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టె శ్రీనివాస్, ముగ్దం అనిల్, ముడం సాయి, సామల శ్రీకాంత్, దేవరాజు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షంలో ఉన్నప్పుడే కేసులకు భయపడక మీతో పోరాడినోళ్లం

**- యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చుక్కరాజ శేఖర్**

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రెసిడెంట్ చుక్క రాజ శేఖర్ మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజల పక్షాన నిలిచిన నేత కేకే మహేందర్ రెడ్డి, పార్టీ పరంగా విమర్శిస్తే ఇంటికి వెళ్లి బెదిరించే నీచ సంస్కృతి మీది, మీరు పది సంవత్సరాలు అధికారంలో ఉన్న కూడా ప్రజల పక్షాన కొట్లాడిన వాళ్ళం మీలాగా దోపిడీ చేసిన వాళ్ళం కాదు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడే కేసులకు భయపడక మీతో పోరాడినోళ్లం, మీ ఉడుత ఊపులకు భయపడే వాళ్ళం కాదు,కేకే మహేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి మీకు ఎక్కడిది, ప్రతిపక్షంగా సూచనలు చేయండి స్వీకరిస్తాం వ్యక్తిగతంగా విమర్శిస్తే ఊరుకునేది లేదు అని అన్నారు. అనంతరం యూత్ కాంగ్రెస్ నాయకుడు గుగ్గిళ్ళ అభినయ్ గౌడ్ మాట్లాడుతూ మీ నాయకుడు అరెస్టయి జైలుకుపోతే మాపై నెట్టడం విడ్డూరంగా ఉంది, ప్రజాస్వామ్యబద్ధంగా మేము మాట్లాడితే వ్యతిరేకంగా మీరు మాట్లాడడం ఏమిటి, ఇంకా ప్రభుత్వంలో ఉన్నామని సోయి తప్పి మాట్లాడుతున్నారా,ఇంటికొచ్చి బెదిరిస్తే భయపడే వాళ్ళం కాదు దీటుగా స్పందిస్తాం,మీపై ఖచ్చితంగా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తాం. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రశాంత్, శ్రీనివాస్, యోగి తదితరులు పాల్గొన్నారు.

## న్యాస్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి

**సూర్య బోయినపల్లి**



ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న న్యాస్ నేషనల్ అర్చివ్మెంట్ సర్వే పరిక్ష సెంటర్ ను బుధవారం బోయినిపల్లి మండల కేంద్రములోని ఆనంద్ విద్యా నికేతన్ హై స్కూల్ నందు నిర్వహించగా జిల్లా విద్యాదికారి బి. జగన్ మోహన్ రెడ్డి పరిక్ష కేంద్రంను సందర్శించారు. ఈ న్యాస్ విద్యా ప్రమాణాలు ఏ స్థాయిలో ఉన్నయో తెలుసుకొనుటకు విద్యా ప్రమాణాలను గుర్తించి తదను గునంగా బోధన పద్ధతి మార్పులు నూతన ఆవిష్కరణ అంశములపై నూతన ఆలోచనలు వివిధ నైపుణ్యాల అభివృద్ధి మెరుగు పరుచుట కొరకు ఈ న్యాస్ పరీక్షలను చేయడం జరుగుతుంది. ఈ రోజు మన రాజన్న సిరిసిల్లా జిల్లాలో 85 పాఠశాలలలో 95 శాంపిల్ తరగతులను తీసుకొని విద్యార్థుల సామర్ధ్యాలను పరిక్షించడం జరిగింది. దీనితో పాటు ఉపాధ్యా యుల ప్రశ్నావళి, విద్యార్దులు ప్రశ్నావళి పాఠశాలల స్దితిగతుల ప్రశ్నావలి ఎన్.సి.ఈ.ఆర్.టి మార్గదర్శాలకు అనుగునంగా ఈ న్యాస్ (పరాక్) పరీక్షల ను నిర్వహించడం జరిగింది. ఆయన వెంట మండల విద్యాధికారి ఎన్. శ్రావణ్ కుమారు, పాఠశాల కరస్పాండెంట్ బిల్ల ఆనందం, అబ్బర్వర్ బాలరాజు, ఉపాధ్యా యులు ఉన్నారు.

## హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

**సూర్య సిరిసిల్ల టౌన్**




బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన దాడులకు ఇస్కాన్ ప్రభు కృష్ణ దాస్ అరెస్టును నిరసనగా నిరసనగా రాజన్న సిరిసిల్ల జిల్లా హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ చేపట్టారు. బంగ్లాదేశ్ సనాతన ధర్మాన్ని కాపాడుతున్న హిందువులపై బంగ్లాదేశ్ లో ముస్లింలు ఊచకోత కోయడాన్ని నిరసిస్తూ సిరిసిల్ల హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి సిరిసిల్ల పట్టణంలో నిరసన శాంతి ర్యాలీ చేపట్టారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి ప్రారంభమైన నిరసన ర్యాలీ పాత బస్టాండ్, పెద్ద బజార్,గాంధీ చౌక్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు సాగింది.ఈ నిరసన ర్యాలీలో పార్టీలకు అతీతంగా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హిందూ ఐక్యవేదిక సిరిసిల్ల బాధ్యులు జనపాల శంకరయ్య మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని ప్రపంచ దేశాలు స్వాగతిస్తుంటే మన దేశంలో అంతర్భాగమైన బంగ్లాదేశ్ మాత్రం వ్యతిరేకిస్తూ హిందువులకు సంబంధించిన ఆనవాళ్లు లేకుండా చూస్తున్నారని అన్నారు. హిందుత్వాన్ని విశ్వవ్యాప్తి చేస్తున్న ఇస్కాన్ ప్రభు కృష్ణా దాస్ ను అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రపంచ దేశాలు ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అగైత్యాలకు చరమగీతం పాడాలని వారి డిమాండ్ చేశారు.

## డిసెంబర్ 30నఎమ్మెల్సీ తుది ఓటర్ జాబితా విడుదల

**- ఆర్డీవో ఎస్ రాజేశ్వర్**

**సూర్య వేములవాడ**



వేములవాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో వేములవాడ నియోజక వర్గం అఖిలపక్ష రాజకీ య పార్టీల ప్రతినిధులతో బుధ వారం ఆర్డీఓ ఎస్ రాజేశ్వర్ సమావేశాన్ని నిర్వహించారు. ఇట్టి సమావేశంలో ఈ నెల 9న ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల, టీచర్స్ ఓటరు నమోదు గడువు ముగిస్తుందని తెలిపారు. అదే రోజున ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు ఓటరుగా నమోదైన వారి తుది జాబితా ప్రకటించబడునన్నారు. అహర్హులైన పట్టభద్రులు, టీచర్స్ తప్పని సరిగా ఓటు నమోదు చేసుకొని, ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. పట్టభద్రులను, టీచర్స్‌ను ఆర్డీఓ కోరారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ డిసెంబర్ 26 వరకు ఓటరు నమోదు కార్యక్రమం యధావిధిగా జరుగునన్నారు. ఫామ్ 6,7,8 ద్వారా ఓటరుగా నమోదు, చేర్పులు, మార్పులు చేసుకోవచ్చన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు తుది జాబితా జనవరి 6న ప్రకటించడం జరుగు నని ఆర్డీఓ తెలిపారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు అన్నారపు శ్రీనివాస్, పోలాస నరేందర్, పిన్నింటి హన్మాండ్లు, సిహెచ్ రామస్వామి గౌడ్, పార్టీల నేతలతో పాటుగా ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్ పాల్గొన్నారు.

# కోటి తొంబై తొమ్మిది లక్షలతో మార్కెట్ కమిటీ ప్రతిపాదనాలు

**సూర్య - కథలాపూర్**



మండల మార్కెట్ కమిటీని అభివృద్ధి చేయడానికి కోటి తొంబై తొమ్మిది లక్షలతో ప్రతిపాదనాలు చేసినట్లు నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణ రెడ్డి తెలిపారు. బుదవారం మండల మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం తొలి సర్వ సభ్య సమావేశం నిర్వహించి మాట్లాడారు. మార్కెట్ కమిటీలో గోదాం నిర్మాణం కోసం రూ. కోటి పది లక్షలు, మురికి కాలువ నిర్మాణానికి రూ.50లక్షలు, మార్కెట్ కమిటీలో లేవలింగ్ కోసం రూ.24 లక్షలు, మార్కెట్ యార్డు లో పబ్లిక్ టాయిలెట్లకు రూ.15 లక్షల తో బడ్జెట్ రూపొందించి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ద్వారా పంపనున్నట్లు తెలిపారు. రైతుల కోసం ప్రభుత్వం రైతు ను రాజు చేయడమే లక్ష్యంగా ముందుకువెళుతుందని, రెట్కతులు పండించిన సన్న ధాన్యానికి బొనస్ అందించి ఆదుకుంటుందని అన్నారు. నిత్యం రైతులకు అందుబాటులో సేవ అందిస్తానని, ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు పాలక వర్గం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష, సిరికొండ ఫాక్స్ చైర్మన్, ఎ ఎం సి డైరెక్టర్ కందారి జీవన్ రెడ్డి, డైరెక్టర్లు జవ్వాజి చౌదరి, మండలోజీ నరేష్, ఎండి హఫీజ్, ఆకుల శంకర్, వాకిటి రాజ రెడ్డి, చీటి జగన్ రావు, పిడుగు జలపతి రెడ్డి, లకావత్ రమేశ్, కారం గంగాధర్, అల్లకొండ విజయ్, ఎ ఎం సి కార్యదర్శి రమణ తదితరులు ఉన్నారు.

## భర్త ఇంటి ముందు భార్య బైటాయింపు

**- తన భర్తను తనకు అప్పగించాలంటూ వేడుకోలు**

**- శిరీషకు మద్దతుగా నిలిచిన మహిళలు**

**సూర్య సైదాపూర్**



తన భర్తను తనకు అప్పగించి తనకు న్యాయం చేయాలని వేడుకుంటూ భర్త ఇంటి ముందు భార్య బైటాయించిన ఘటన కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఎక్లాస్పూర్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన కట్ల శిరీషను సైదాపూర్ మండలం ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన అంబాల శ్రీనివాస్ అనే యువకుడు ప్రేమించి వెంటపడి వివాహం చేసుకున్నారు. వివాహం అయినప్పటినుండి శిరీషను అదనపు వరకట్నం తీసుకురావాలంటూ భర్త శ్రీనివాస్,అత్తమామలు,బంధువులు తీవ్ర ఒత్తిడి తేవడం ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందన్నారు.తాను కట్నం తేకపోవడం వల్లే తన భర్తను మరో అమ్మాయికి ఇచ్చి వివాహం చేశారని మహిళ రోధించారు. తన భర్త ఎక్కడున్న తీసుకువచ్చి తనకు అప్పగించి న్యాయం చేయాలని, తన భర్తను తనకు అప్పగించేంతవరకు తాను ఇక్కడి నుండి కదిలే ప్రసక్తి లేదని భీష్మించుకొని ఇంటి ముందు బైటాయించారు.ఇంటి ముందు బైటాయించిన శిరీషకు పెద్ద ఎత్తున మహిళలు వచ్చి సంఘీభావం పలికారు. తన భర్తకు మరో యువతిని ఇచ్చి వివాహం చేసి తన భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారని శిరీష ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తనకు న్యాయం జరిగేలా అధికారులు పోలీసులు న్యాయం చేయాలని బాధిత మహిళా శిరీష కోరుతున్నారు. తనకు జరిగిన అన్యాయం మరొక యువతికి జరగవద్దని వారు వేడుకున్నారు.

## జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో మొదటి, స్థానాన్ని సాధించిన కోరా జాన్సన్ విద్యార్థి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఈ నేల నవంబర్ 30 నుండి డిసెంబర్ 2వ తేది వరకు కొత్తపల్లిలోని సెయిం ట్ జార్జి పాఠశాలలో 52వ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శిని 2024-25, 12వ సైన్స్ ఫెయిర్ అవా ర్డులు నగరంలోని జాన్సన్ కోరా పాఠశాల విద్యార్థి పి. అక్షయ్ కుమార్ (రెయిన్ వాటర్ డిటెక్టర్ మరియు క్లాత్ ప్రొటెక్టర్) సైన్స్ ఫెయిర్లో నమూ నాలని ప్రదర్శించి తగిన ప్రతిభ కనబరిచిన పి.అక్షయ్ కుమార్ డిసాస్టర్ మేనేజ్మెంట్ థీమ్ మొదటి స్థానాన్ని గెలుచుకున్నారు. దీనికి గాను పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరి క్రిష్ణ, వంగళ సంతోష్ రెడ్డి విద్యార్థులలోని జిజ్ఞాస,నైపుణ్యాన్ని పట్టుదలని చూసి ముచ్చట పడి తగిన ప్రతిభను కనబరిచి మొదటి బహుమతిని గెలుచుకున్న విద్యార్థిని భవిష్యత్తులో సైంటిస్టులు కావాలని తల్లిదండ్రుల కలలను నేరవేర్చాలని కోరుకున్నారు.బహుమతులు సాధించిన విద్యార్థికి మెమెంటో, పుష్ప గుచ్చాంతో సత్కరించారు. విద్యార్థులను ప్రోత్సహించి తగిన గైడెన్స్ ఇచ్చిన సైన్స్ ఉపాద్యాయ బృందానికి శుభాకాంక్షలు తెలియ చేశారు.ఇ సందర్భంగా విద్యార్థుల తల్లితండ్రులకి అభినందనలు తెలిపారు.

## బెదిరింపులకు పాల్పడుతున్న మహిళ పై కేసు నమోదు

**సూర్య వేములవాడ**

వేములవాడ దేవస్థానంలో ఏఈ గా పనిచేసి రిటైర్డ్ అయినటువంటి ద్వారకా శేఖర్ దగ్గర, వేములవాడకు చెందినటువంటి హోంగార్డుగా పనిచేస్తున్నటువంటి వడ్ల అనూష అను వ్యక్తి తన భర్త ఆరోగ్యం బాగాలేదని అతని దగ్గర 3,50,000/- రూపాయలు అప్పుగా తీసుకున్నది. ఆరు నెలల్లో తిరిగి ఇస్తానని చెప్పి ఇవ్వకపోవడంతో డబ్బుల గురించి అడిగితే ఆమె అతన్ని పెళ్లి చేసుకున్నదని తప్పుడు పెళ్లి పత్రిక మరియు మార్ఫింగ్ చేసిన ఫొటోలతో అసత్య ప్రచారం చేస్తూ ఐదు లక్షల రూపాయలు డబ్బులు డిమాండ్ చేసింది.పరువు పోతుందని భయపడి అతడు ఐదు లక్షల రూపాయలు అనూష కు ఇచ్చాడు.కానీ మళ్ళీ ఆమె అలాగే బెదిరిస్తూ మళ్ళీ రెండు లక్షల రూపాయలు ఇవ్వమని బెదిరించింది.దీనితో ద్వారకా శేఖర్ వేములవాడ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా పోలీసు వారు కేసు నమోదు చేసి ఆమెను ఈరోజు రిమాండ్‌కి పంపడం జరిగింది.

## సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలానికి 108 అంబులెన్స్‌ను మంజూరు చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా మాట్లాడుతూ.... ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన సాగిస్తుందన్నారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ తోనే ప్రజా సంక్షేమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, గొట్టే రుక్మిణి,మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయలు ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్లు వెంగలి వెంకన్న,ప్రభాకర్ రెడ్డి, లింబయ్య, అజీమ్, బాశెట్టి నాగరాజు,మాజీ ఎంపిటిసి నర్సింహాచారి,నాయకులు బైరగొని నందు గౌడ్,రవీందర్ రెడ్డి,సదానందం, మానుక సత్యం,అవదూత శ్రీధర్, బాధవేని బాలరాజు,రాస రవీందర్ రెడ్డి,బొర్ర రవీందర్,సల్లా కార్తీక్ గౌడ్,అవురం సురేష్ పాల్గొన్నారు.

## హుజురాబాద్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా అరవింద్ గౌడ్

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన పంజాల అరవింద్ గౌడ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా మేకల రాజ్ కుమార్, రేణికుంట్ల సందీప్, ఎస్సీ, ఎస్టీ వైస్ ప్రెసిడెంట్ చల్లూరి విష్ణు వర్ధన్, ఓబిసి సెల్ వైస్ ప్రెసిడెంట్ సంపంగి అరుణ్ కుమార్, మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్, సాయిద్, సమీ, జనరల్ ప్రధాన కార్యదర్శిగా పంజాల రాజు, ఈర్రంశెట్టి అజయ్, కార్యదర్శిగా గంట కిరణ్ రెడ్డిలు ఎన్నికయ్యారు.

## వికాస నిరుద్యోగ విజయోత్సవ సభకు తరలివెళ్లిన మండల కాంగ్రెస్ నాయకులు

**సూర్య బోయినపల్లి**



పెద్దపల్లిలో జరిగే యువ వికాస నిరుద్యోగ విజయోత్సవ భారీ బహిరంగ సభకు బోయినపల్లి మండలంలోని 23 గ్రామాల నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి ఆధ్వర్యంలో బోయిన్పల్లి మండలం నుండి పెద్దపల్లిలో జరిగే సీఎం సభకు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ ధ్యేయంగా పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో అనేక ఉద్యోగాలు కల్పించిందని అన్నారు. సభకు తరలి వెళ్లిన వారిలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## భూమి పట్టా చేస్తానని చెప్పి డబ్బులు వసూలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**సూర్య రుద్రంగి**




భూమి పట్టా చేస్తానని చెప్పి పలుమార్లు డబ్బులు వసూలు చేసిన రుద్రంగి గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ తిరుపతి అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి సీఐ వెంకటేశ్వరు బుధవారం ప్రకటనలో తెలిపారు. సీఐ వెంకటేశ్వరు తెలిపిన వివరాల ప్రకారం రుద్రంగి మండల కేంద్రానికి చెందిన శీలం పద్మ, శీలం హనుమక్కల ఇరువురి మధ్యన వారసత్వంగా వచ్చిన భూమి వివాదంలో ఉండగా మధ్యలో పెద్ద మనిషి తనంగా గుగ్గిళ్ళ తిరుపతి శీలం పద్మను లక్ష రూపాయల ఇస్తేనే నీ పేరుపై భూమి రిజిస్ట్రేషన్ చేపిస్తానని, లేదంటే భూమి నీకు రాకుండా చేస్తానని బెదిరించగా శీలం పద్మ పిర్యాదు మేరకు గుగ్గిళ్ళ తిరుపతిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మండలంలో ఎవరైన మధ్యవర్తిత్వం లేదా పెద్ద మనిషిగా వ్యవహరించి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. గుగ్గిళ్ళ తిరుపతి బాధితులు ఇంకా ఎవరైనా ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్‌లోగాని సర్కిల్ కార్యాలయంలో గాని నేరుగా సంప్రదించాలని కోరారు.

## మహిళ పై కేసు నమోదు రిమాండ్ తరలింపు

**సూర్యా వేములవాడ**

తెట్టెకుంట గ్రామానికి చెందినటువంటి సయ్యద్ హైదర్ అనే వ్యక్తి మారుపాకకి చెందినటువంటి కొట్టె శివయ్య దగ్గర 1980 సంవత్సరంలో తెట్టెకుంటలో 14 గుంటల భూమి కొన్నాడు. గత 10 సంవత్సరాల క్రితం అతను మరణించాడు. అప్పటినుండి ఆ భూమిలో కబ్జాలో అతని కుటుంబ సభ్యులు ఉన్నారు. కానీ వారు తమ పేరు మీద భూమిని రెవెన్యూ రికార్డులలో నమోదు చేసుకోలేదు. ఆ భూమి ని రెవెన్యూ రికార్డులలో తమ పేరు మీద మార్పు చేసుకోవడానికి వెల్లగా ఆ భూమిని తప్పుడు పత్రాలు సృష్టించి నరసింహులపల్లి తంగళ్ళపల్లి మండలానికి చెందినటువంటి గొడిసెల పద్మ అను ఆమె తన పేరుపై రిజిస్టర్ చేసుకున్నదని వారికి తెలిసినది. సయ్యద్ హైదర్ కొడుకు అయినటువంటి సయ్యద్ బాషా ఫిర్యాదు ప్రకారం వేములవాడ టౌన్ పోలీస్ వారు కేసు నమోదు చేసి ఈ రోజు గొడిసెల పద్మను రిమాండ్‌కు పంపనైనది.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా శీలం సురేందర్ రెడ్డి

**సూర్య, వీణవంక**




ఇటీవల కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం జాతీయ యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రానికి ఎన్నికలు నిర్వహించగా వీణవంక అధ్యక్ష పదవికి 16 మంది పోటీ పడగా అందులో యూత్ కాంగ్రెస్ వీణవంక మండల అధ్యక్షునిగా నర్సింగాపూర్ గ్రామానికి చెందిన శీలం సురేందర్ రెడ్డి 681 ఓట్లతో విజయం సాధించి నట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాకు ఓటు వేసి గెలి పించిన యువకులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం, కార్యకర్తల కోసం రాబోయే రోజుల్లో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు.

## యువజన కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షునిగా రాహుల్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా చల్లూరి రాహుల్ ఎంపికయ్యారు. పోటీలో 28 మంది ఉండగా అధిక ఓట్లు పొందిన రాహుల్ విజయం సాధించారు. తన గెలుపుకు నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు, తిప్పారపు సంపత్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

